RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 148 ISSUE NO : 148 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | బుధవారం,డిసెంబర్,3,2025 Wednesday,December,3,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## డోనాల్డ్ ట్రంప్ ఆరోగ్యం భేష్..

### నార్మల్‌గా ఎంఆర్ఐ రిపోర్ట్

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆరోగ్యం పర్ఫెక్ట్‌గా ఉన్నది. దేశాధ్యక్షుడి ఆరోగ్యం అద్భుతంగా ఉన్నట్లు వైట్‌హౌజ్ ఫిజీషియన్ డాక్టర్ కెప్టెన్ సీన్ బార్బాబెల్లా తెలిపారు. 79 ఏళ్ల ట్రంప్ గుండె, ఉదరం నార్మల్‌గా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అక్టోబర్ నెలలో జరిగే వైద్య పరీక్షలో ట్రంప్‌కు ఎంఆర్ఐ నిర్వహించినట్లు వైట్‌హౌజ్ ఫిజీషియన్ తెలిపారు. ట్రంప్ వయసున్న వ్యక్తుల్లో కార్డియో, ఉదర ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని, ఆ కారణంగా ఆయనకు పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ చెప్పారు. ఇటీవల ట్రంప్ ఆరోగ్యంపై డెమోక్రాట్లు ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో తాజా ఫలితాలను రిలీజ్ చేశారు. ట్రంప్ స్కాన్ నివేదికను రిలీజ్ చేయాలని మిన్నసోటా గవర్నర్ టిమ్ వాల్జ్ డిమాండ్ చేశారు.



## పార్లమెంట్‌లో సంచార్ సాథీపై రగడ

- ప్రజల ప్రైవసీని దెబ్బతీసేదని మండిపడ్డ విపక్షం
- దీనిని వెంటనే తొలగించాలని డిమాండ్
- అసవరం లేకుంటే తొలగించవచ్చన్న సింధియా

న్యూఢిల్లీ,డిసెంబర్ 2: పార్లమెంట్‌లో సంచార్ సాథీపై అంశంపై తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, తదితర పార్టీలు దీనిని తీవ్రంగా విమర్శిస్తూ ఇది.. ప్రజల ప్రైవసీ ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీని మీద వాయిదా తీర్మానం దాఖలు చేసి సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేసింది.సంచార్ సాథీ యాప్.. ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ఇది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమే కాకుండా.. వారి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు.



## కర్నాటకలో బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు

### డికె ఇంటికి వచ్చి అల్పాహారం చేసిన సిద్దు - అధిష్టానం కోరుకుంటే డికె సిఎం అవుతారని కామెంట్

బెంగళూరు,డిసెంబర్ 2 : కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ఈ ఊహాగానాల వేళ బ్రేక్‌ఫాస్ట్ రాజకీయాలు తెరపైకి వచ్చాయి. సీఎం మార్పుపై జరుగుతున్న ప్రచారం వేళ రెండు రోజుల క్రితం సీఎం సిద్ధరామయ్య నివాసానికి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వెళ్లిన విషయం తెలిసిందే.




## పవన్ జీ క్షమాపణలు చెప్పండి

- లేదంటే తెలంగాణలో మీ సినిమాలు ఆడవ్
- సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి హెచ్చరిక

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** ఏపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియవని తెలంగాణ రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసీ తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు.

## హిల్ట్ పాలసీపై బిఆర్ఎస్ పోరుబాట

- ఎనిమిది బృందాలతో ఆయా ప్రాంతాల్లో పరిశీలన
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వెల్లడి




**హైదరాబాద్,తెలంగాణ దిశ:** గ్రేటర్ పరిధిలోని రూ.5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ హిల్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. ఇందులో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన నిజనిర్ధారణ బృందాలను నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశర చేశారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.



## కేబినెట్ ప్రక్షాళన

## శ్రీధర్ బాబుకు కీలక బాధ్యతలు

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో త్వరలో పునర్వ్యవస్థీకరణ జరగబోతోంది. మరో వారం, పదిరోజుల్లో ఈ మార్పులు ఉండే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో సుమారు నలుగురు లేదా ఐదుగురు మంత్రులను తప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ పునర్వ్యవస్థీకరణలో ముఖ్యంగా కొత్త వారికి చోటు కల్పించడంతో పాటు, పార్టీ విధేయత, సామాజిక సమీకరణాలు కీలకంగా మారనున్నాయికాంగ్రెస్ పార్టీకి ఇటీవలే తిరిగి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయాలపై ఇది ప్రభావం చూపనుంది. ప్రస్తుత మంత్రుల్లో ఒకరైన జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుండి తప్పించే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.కొండా సురేఖ స్థానంలో ఉత్తమ్ పద్మావతికి అవకాశంమంత్రి కొండా సురేఖను తప్పించి,ఆమె స్థానంలో మాపీసీసీచీఫ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి మంత్రి పదవి దక్కవచ్చని తెలుస్తోంది.ప్రస్తుతం మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కేంద్ర రాజకీయాలకు పంపి, ఏఐసీసీలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మంత్రి పొన్నం ప్రభాకర్ను తప్పించి, ఆయన స్థానంలో ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్కు మంత్రివర్గంలో చోటు కల్పించే యోచనలో అధిష్ఠానం ఉన్నట్లు తెలుస్తోంది. పొన్నం ప్రభాకర్‌ను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగానియమించే అవకాశం ఉంది.ప్రస్తుత మంత్రిశ్రీధర్ బాబును కీలకమైన హోంమంత్రిత్వ శాఖకు మార్చడంతో పాటు,రాష్ట్ర పీసీసీచీఫ్ బాధ్యతలను కూడా అప్పగించే ఆలోచనలో పార్టీ నాయకత్వం ఉన్నట్లు సమాచారం.ఈ పునర్వ్యవస్థీకరణద్వారాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన టీమ్‌ను మరింత బలోపేతం చేసుకోవాలని, వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సామాజిక, ప్రాంతీయ సమతుల్యతను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పులపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.




## గ్రామాల్లో మారుతున్న లెక్కలు..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే మండల వ్యాప్తంగా రాజకీయాలు హాట్ హాట్ గా మారాయి. మండలంలో రెండో విడతలో ఎన్నికలు జరగ నున్నాయి. అయితే సర్పంచ్, వార్డ్ సభ్యులుగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ఆశావహులు ఇప్పటికే రంగంలోకి దూకేశారు. గ్రామాలలో ఏకోణంలో చూసిన రాజకీయసమావేశాలు, చర్చలు, లెక్కలు, పంచాయతీ ఎన్నికల జోరు స్పష్టంగా కనిపిస్తున్నది. రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీ సపోర్టు దక్కించుకోవడం గెలుపునకు కీలకమని భావిస్తున్న ఆశావహులు బడా నాయకుల తలుపులు తడుతున్నారు. ఒక్కో పార్టీలో ఐదునుంచి ఆరుమంది. పోటీ పడుతుండడంతో స్థానిక నాయకులు సుక్క ముక్క ఏర్పాటు చేస్తూ అనుచరులను కాపాడుకునే ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు.



# బాలలను కాపాడాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యాలదే

## - బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ తెలంగాణ చైర్మన్ సీత దయాకర్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 02, (తెలంగాణ దిశ)** :విద్యనందించడం వ్యాపారం కాదని, బాధ్యతగా స్వీకరించడంతోపాటు బాలలను అన్ని కోణాలలో కాపాడాల్సిన బాధ్యత కూడా పాఠశాల యాజమాన్యాలదేనని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్మన్ సీత దయాకర్ అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన " సేఫ్టి అండ్ సెక్యూరిటి ఆఫ్ ద చిల్డ్రన్ ఇన్ ద స్కూల్" అనే కార్యక్రమానికి కమీషన్ సభ్యులు చందన, సరిత, డిఈఓ విజయ కుమారిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల చిన్నారిపై ఆయమ్మ చేయి చేసుకున్న ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రైవేట్ స్కూల్స్ లో ఉపాధ్యాయులకు అవగాహన, కౌన్సిలింగ్, సేఫ్టీ మెజర్స్, పిల్లలకి కౌన్సిలర్స్, సిసి కెమెరాలు, వెహికిల్స్ మెజర్స్, పోక్సో చట్టంపై అవగాహన వంటి అంశాలపై పైలట్ ప్రాజెక్టుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాను ఎంపిక చేసుకొని బాలల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారా లేదా అని పర్యవేక్షిస్తామని సీత దయాకర్ అన్నారు. పిల్లల భద్రతకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాలలో వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. మన ఇంట్లో పిల్లల పట్ల ఎంత బాధ్యతగా ఉంటామో అంతే బాధ్యత వారిపట్ల ఉండాలన్నారు. సంఘటనలు జరిగిన తరువాత తీసుకునే చర్యల కంటే, ముందుగా తీసుకునే నివారణ చర్యలు ముఖ్యమన్నారు. ఇటువంటి సంఘటనలు తలెత్తకుండా పాఠశాల యాజమాన్యాలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పిల్లలకు శారీరక శ్రమ అవసరమని, అందుకు గ్రౌండ్స్ లో అడుకోవాలని, తద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. పిల్లలకు సంబంధించిన చట్టాల పట్ల పాఠశాలలోని సిబ్బంది అందరికి అవగాహన కల్పించడమే కాకుండా చట్టాలు అమలు పరచాలని సూచించారు. ప్రతి పాఠశాలలో కమిటిలను ఏర్పాటు చేసుకొని ప్రతి నెల సమావేశమై సమస్యలను చర్చించి సమస్యలను అధిగమించేలా చూడాలన్నారు. పిల్లల పరిరక్షణ



చాలా ముఖ్యమని అన్నారు. చిన్న చిన్న నిర్లక్ష్యాలతో పెద్ద సమస్యలు ఉత్పన్నమవుతాయని అన్నారు. ఎలాంటి నిర్లక్ష్యాలకు తావు లేకుండా పూర్తి బాధ్యత స్కూల్ యాజమాన్యాలు తీసుకోవాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని కాపాడాలన్నారు. పిల్లలకు తల్లిదండ్రులతో పాటు టీచర్లే ముఖ్యమని, వారి భవిష్యత్తుకు టీచర్లే బాధ్యులన్నారు. తెలంగాణాకు ఉత్తమ పౌరులను అందించే బాధ్యత టీచర్లదేనని, అందరి విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని ఒకరు, ఇద్దరి పట్ల నిర్లక్ష్యం వహించిన అది సరికాదన్నారు. పాఠశాల యాజమాన్యాలు తెలిపిన సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్, ప్రైవేట్ పాఠశాలలయాజమాన్యాలు , తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి 'జనం బాట' పోస్టర్ ఆవిష్కరణ

### - రేపటి నుంచి మేడ్చల్ జిల్లాలో పర్యటన




**కాప్రా, డిసెంబర్ 02, (తెలంగాణ దిశ) :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో 'జాగృతి జనం బాట' కార్యక్రమం డిసెంబర్ 4 నుంచి 7వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలో నిర్వహించ తలపెట్టారు. ఈ పర్యటనకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం జాగృతి నాయకులు కాప్రాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దూగుంట్ల నరేష్ ప్రజాపతి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కవిత ప్రారంభించిన ఈ జనం బాట కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఈ నాలుగు రోజుల పాటు సాగే జనం బాట పర్యటన వివరాలను ఆయన వెల్లడించారు. డిసెంబర్ 4న ఉప్పల్, మల్కాజిగిరి నియోజకవర్గాల్లో, డిసెంబర్ 5న కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో, డిసెంబర్ 6న కంటోన్మెంట్, కూకట్‌పల్లి నియోజకవర్గాల్లో, డిసెంబర్ 7న మేడ్చల్ నియోజకవర్గంలో పర్యటన సాగనుంది. నాలుగవ తేదీన ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతపూర్ లో ప్రారంభమై కాప్రా సైనిక్ పురి చౌరస్తాలో ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి, రాష్ట్ర యువజన అధ్యక్షులు గోగికర్ నవీన్ కుమార్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ గోపు సదానందం, మల్కాజిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ ప్రశాంత్ చారి, మేడ్చల్ యూత్ అధ్యక్షులు కల్వకుంట్ల కోటేశ్వర్ రావు, రాష్ట్ర కార్యదర్శి భవాని వేముల, కొప్పుల అర్జున్, గరిక విజయ్, రమ్య, సాయి రాజ్, మొయినుద్దీన్, సాయి రాజేష్, సిద్ధార్థ్, సదాశివ, ప్రదీప్ గౌడ్, ఖాజా, ఆసిఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనుల్లో నాణ్యత లోపం

## - ఇసుకకు బదులు రోబో సాండ్ వినియోగంపై అభ్యంతరాలు







**కాప్రా, డిసెంబర్ 02, (తెలంగాణ దిశ)** :కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో జలమండలి ఆధ్వర్యంలో కోట్లాది రూపాయల వ్యయంతో చేపడుతున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనుల నాణ్యతపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తున్నప్పటికీ, కాంట్రాక్టర్లు కక్కుర్తి పడి, నాణ్యతా ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాణాలకు విరుద్ధంగా రోబో సాండ్ వాడకంనిర్మాణ పనుల్లో ఇసుక (నది ఇసుక) వాడవలసిన స్థానంలో కాంట్రాక్టర్లు పూర్తిగా రోబో సాండ్ (కృత్రిమ ఇసుక) ను వినియోగిస్తున్నట్లు స్థానికులు గుర్తించారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, డ్రైనేజీ పైప్‌లైన్ల మన్నికను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని ఇంజనీరింగ్ నిపుణులు చెబుతున్నారు. నిర్మాణ పనుల్లో ఇంతటి స్పష్టమైన లోపం కనిపిస్తున్నప్పటికీ, జలమండలి అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. కాంట్రాక్టర్ల నుంచి "తాయిలాలు" (లంచాలు) తీసుకుని అధికారులు నాణ్యతా ప్రమాణాలను గాలికి వదిలేశారనడానికి ఇది ఒక నిదర్శనమని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. చర్లపల్లి డివిజన్ చక్రపురం కాలనీలో, ఏఎస్ రావు నగర్ డివిజన్ టిఎస్ఐఐసి కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనుల్లో పూర్తిగా నాసిరకంగా కొనసాగుతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు. కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నా, నిర్మాణ పనుల భవిష్యత్తును పణంగా పెడుతున్నా నిర్లక్ష్యం




వహిస్తున్న అధికారుల తీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణంలో జరుగుతున్న ఈ నాణ్యతా లోపాలపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొని తక్షణమే స్పందించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నాణ్యతను తనిఖీ చేసి, నిబంధనలు పాటించని కాంట్రాక్టర్లు, సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోతే, కొన్ని సంవత్సరాలలోనే పైప్‌లైన్‌లు దెబ్బతిని, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా విఫలమయ్యే ప్రమాదం ఉందని ఇంజనీరింగ్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 02, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ షాపూర్ నగర్ కు చెందిన టి. ప్రవళిక శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 2.50 లక్షల ఎల్ఓసి, నిజాంపేట్ వాసులు పి. కీర్తికి రూ. 20 వేల చెక్ ను కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదగా మంగళవారం అందజేశారు. వీరు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్తోమత లేక హన్మంత్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా ఈ మేరకు ఎల్ఓసి, చెక్కు ను అందజేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, లక్ష్మణ్, ఆజామ్ తదితరులు పాల్గొన్నారు.

# పని తక్కువ..., ప్రచారం ఎక్కువ

## - కాప్రాలో ఎక్కడ చెత్త కుప్పలు అక్కడే..
## - పారిశుధ్య లోపం...., పట్టించుకోని అధికారులు.. పారిశుద్ధ్య సిబ్బంది





**కాప్రా, డిసెంబర్ 02, (తెలంగాణ దిశ)** :కాప్రా సర్కిల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ తీరు... పని తక్కువ..., ప్రచారం ఎక్కువ.. అన్నట్లు తయారైంది. పారిశుద్ధ్య కార్మికులు వీధుల శుభ్రం చేయడం పోయి వీధి డ్రామాలు వేయడం మొదలు పెట్టారు. ఈ డ్రామాలకు నాయకత్వం వహిస్తున్నది ఎవరో కాదు... సాక్షాత్తు కాప్రా శానిటరీ సూపర్ వైజర్ సుదర్శన్... పారిశుద్ధ్య పనులను పక్కన పెట్టి నిత్యం ఓ డ్రామా ప్రదర్శించడం ఇక్కడ రివాజ్ గా మారింది. ఇందులో అధికారులను సైతం పాత్రధారులుగా చేయడం ఆయనకే సాధ్యమైంది. కాప్రా ఈద్గా పక్కన ఉన్న స్థలంలో పేపర్ రీడింగ్ సెంటర్ పేరుతో కొత్త డ్రామాకు ప్రారంభించారు. ఈ డ్రామాలో ప్రధాన పాత్రను జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్ కు అప్ప చెప్పారు. మంగళవారం ఆసక్తికరమైన డ్రామాకు పేపర్ రీడింగ్స్ సెంటర్ వేదిక అయింది. ఈ డ్రామాల పేరుతో పనులు పక్కన పెట్టి వేయడంతో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా లోపించడంతో ఎక్కడి చెత్త కుప్పలు అక్కడే దర్శనమిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యంతో చెత్త రిక్షా కార్మికులు సైతం దోపిడీకి పాల్పడుతున్నారు. అందిన కాడికి దోచుకుంటున్నారు. ఈసీఐఎల్ టూ సైనిక్ పురి ప్రధాన రహదారి తో పాటు ఈసీఐఎల్ టూ చక్రిపురం ప్రధాన రహదారిపై ఉన్న హొటళ్లు, స్వీట్ హౌస్ లు, బేకరీల వద్ద వేలాది రూపాయలు దండుకుంటున్నారు. పైపెచ్చు ఆయా వ్యాపార సముదాయాలపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఈ విషయంలో అనేక ఫిర్యాదులు వస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక శానిటరీ ఇన్ స్పెక్టర్ సుదర్శన్ ప్రోత్సాహం ఉందని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్లకు ఇరువైపులా వ్యాపారాలు చేసుకునే వారితోపాటు చిన్న, చిన్న వ్యాపారుల వద్ద అందినకాడికి దోచుకోవడం పారిశుద్ధ్య సిబ్బందికి పరిపాటిగా మారింది. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లాలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి

## - పీసీసీ చీఫ్ మహేష్, ఇంచార్జి మీనాక్షి చేతుల మీదుగా నియామకం పత్రం అందుకున్న వజ్రేష్ యాదవ్





**హైదరాబాద్, డిసెంబర్ 02, (తెలంగాణ దిశ)** :జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన తోటకూర వజ్రేష్ యాదవ్ కు మంగళవారం వారు నియామకం పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్ లు మాట్లాడుతూ రాబోయే గ్రేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా ఇప్పటి నుండే పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోయేలా కార్యకర్తలను సమాయత్తం చేయాలని సూచించారు. అనంతరం వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. పార్టీని జిల్లాలో బలమైన శక్తిగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, పార్లమెంటరి నాయకుడు రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ జిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు

# ఐఐటీ రామయ్య ఇష్ట గ్రూప్ కళాశాల వార్షిక క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం





**హైదరాబాద్‌డిసెంబర్ 02, (తెలంగాణ దిశ) :**ఐఐటీ రామయ్య ఇష్ట గ్రూప్ కళాశాల వార్షిక క్రీడా పోటీలు 2024-25 విద్యా సంవత్సరానికి మంగళవారం పటాన్‌చెరులోని టిఎస్ బి క్రికెట్ మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం, హైకోర్టు న్యాయవాది సుంకర నరేష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇష్ట గ్రూప్ చైర్మన్ కార్తీక్ ఆధ్వర్యంలో అధ్యాపకులు అతిథులకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సన్మానించారు. అనంతరం సుంకర నరేష్ కళాశాల పతాకాన్ని ఆవిష్కరించారు.




ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాంత్రిక జీవనంలో విద్యార్థులకు చదువుతో పాటు వారు కోరుకున్న లక్ష్య సాధన వైపు వెళ్ళడానికి ఆత్మ విశ్వాసం అవసరమన్నారు. యువ భారతం అని చెప్పుకుంటున్న ఒలింపిక్స్ లో ఆశించినన్ని పతకాలు మన దేశానికి రాకపోవడానికి కళాశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లల్ని క్రీడల వైపు ప్రోత్సహించకపోవడమే కారణమని అన్నారు. ఇష్ట కళాశాల ఇటువంటి క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం మిగిలిన వారికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దినేష్ , సేపురి శ్రీనివాస్, ప్రముఖ సేపాలజిస్ట్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బ రూప కుటుంబానికి అండగా ఉంటాం..

## - ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్..

ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన మహిళ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దుబ్బ రూప కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఏఐసీసీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లు హామీ ఇచ్చారు. మంగళవారం గాంధీ భవన్ లో మహిళ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆధ్వర్యంలో దుబ్బ రూప కూతురు సాత్విక కాంగ్రెస్ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా వారు ఆమెతో మాట్లాడి కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



# సంపాదకీయం

## సుంకాలపై మౌనమేల?

ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో– అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరు తెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించటానికి సుంకాల బెత్తం ఝుళిపించి, పెత్తనం చెలాయించాలని రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్నాడు. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ %‰% చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా %–% అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనం. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహం. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. కానీ, నోరు మెదపటానికి సైతం మన ప్రధాని మోడీ వెనకాడుతుండటం విచారకరం. ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇది కనీస వ్యాపార సూత్రం. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించింది. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న దన్నేమిటి? ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలింపులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటి? వెన్నెముక ఉన్న ఏ ప్రభుత్వమైనా ఇలాంటి ధోరణులపై తక్షణం స్పందించాలి. అవసరం లేని అంశాలపై రాద్ధాంతాలు చేసిబీ ఆత్మగౌరవానికి, సార్వభౌమత్వానికి భంగం వాటిల్లే విషయాలపై మాట్లాడకుండా మిన్నకుండడం సమంజసం కాదు. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' నినాదం తలకెత్తుకున్న ట్రంప్.. ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధాయుధ అమ్మకాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. దరిమిలా విస్తారమైన అవకాశమున్న మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొనుగోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ మద గజాలను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోంది. అమెరికా అభీష్టానికి అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి– మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలూ, కష్టకారక లొంగుబాట్లూ వద్దంటూ ప్రజలూ గొంతెత్తాలి..!

# యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి




### – జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,తెలంగాణ దిశ :** మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవా లని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ స మావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్ర ణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని 221 పాఠశాలల్లో, 70 వసతి గృహాలు, ఇనిస్టిట్యూషన్లో మత్తుపదార్థాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 26వేల 700 మంది విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. మిగిలిన పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి వి ద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. షీ టీమ్ లను కూడా అవగాహనలో భాగస్వామ్యం చేయాలన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరఫున గత 7 నెలల్లో 75 కార్యక్రమాలు నిర్వహించి 6550 మంది విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పించామని తెలిపారు. డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. 11 ప్రదేశాల్లో అకస్మాత్తుగా తనిఖీలు చేశామని, 31.360 కేజీల గంజా యిని సీజ్ చేశామని తెలిపారు. 16 కేసులు నమోదు చేసి 39 మందిని అరెస్టు చే శామని వెల్లడించారు. 390 డ్రగ్ డిడక్షన్ కిట్లను తెప్పించామని తెలిపారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలుఉంటాయని హెచ్చరించారు. ఈసమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వా కడే,ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ పుల్లయ్య, ఆర్డీవోలు మహేశ్వ ర్‌రమేష్ బాబు,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకరమణ, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై రాజకీయ కుతంత్రం


### – ఏ.సంజీవ్ ముదిరాజ్ జనరల్ సెక్రటరీ,టీపీసీసీ

**మహబూబాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణలో కొనసాగుతున్న యూరియా కొరత రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి సంకేతం కాదు. అసలు విషయం ఏమిటంటే ఇది కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుండటంతో, దానిని బదనాం చేయడానికి కావాలనే సృష్టిం చిన రాజకీయ కుట్ర. ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచే తెలంగాణ ప్రభుత్వం సుమారు ఏడు లక్షల టన్నుల యూరియా బఫర్ స్టాక్‌ను సిద్ధంగా ఉంచి రైతుల అవసరాలను ముందుగానే తీర్చడానికి సన్నద్ధమైంది. కేంద్రం సరఫరా చేసే యూరియా రాష్ట్ర డిపాజిట్ సెంటర్లకు చేరి, మార్క్‌ఫెడ్ గోదాముల్లో నిల్వ చేసి, అక్కడి నుంచి పాక్స్, రైతు సేవా కేంద్రాలు మరియు ప్రైవేట్ డీలర్లకు 60:40 నిష్పత్తిలో పంపిణీ చేసే పారదర్శక వ్యవస్థను అమలు చేసింది. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతాయుతంగా ముందుగానే చర్యలు తీసుకున్నదని స్పష్టంగా చూపిస్తున్నాయి. అయితే తెలంగా ణకు కేటాయించిన కోటాను సరిపడా విడుదల చేయకుండా, కేంద్రం కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తోంది. ఈ వెనుక ఉన్న ఉద్దేశ్యం స్పష్టమే ం బీజేపీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం రైతులను లక్ష్యంగా చేసుకుని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలహీన పర్చాలని చూస్తోంది. ఎక్కువ కేటాయింపులు చేసినప్పటికీ, తక్కువ పరిమాణమే సరఫరా చేసి, సరఫరా గొలుసును అడ్డు కోవడం, రైతులలో అవసరంలేని భయాందోళనలు కలిగించడం జరిగింది. సహకార సమాఖ్య పద్ధతిని అనుసరించా ల్సిన చోట, కేంద్రంయూరియాను రాజకీయ ఆయుధంగా వాడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ ఎంపీలు ఈ అంశంపై ఢిల్లీలో పలుమార్లు ప్రాతిని ధ్యం వహించారు. అంతే కాకుండా ఏఐసీసీ సీనియర్ నాయకురాలు ప్రియాంకా గాంధీ కూడా తెలంగా ణ రైతుల తరపున గొంతు వినిపించారు. ఇది కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయ స్థాయి లోనూ రైతుల తరపున పోరాటం చేస్తున్నదని నిరూపిస్తుంది. ఈ సంక్షోభం మధ్యలో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ యొక్క రాజకీయ స్వార్థం రైతులకు మరింత అవమానాన్ని తెచ్చింది. సెప్టెంబర్ 9 లోపు రెండు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేస్తేనే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తామని బహిరంగంగా ప్రకటించడం రైతుల భవిష్యత్తును ఢిల్లీ రాజకీయాల్లో బేరసారాల సాధనంగా మార్చే నీచ రాజకీయమే. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్య పరిష్కారానికి నిజాయితీగా కృషి చేస్తుంటే, బీఆర్ఎస్ మాత్రం రైతుల ఇబ్బందులను తమ రాజకీయ బతుకుదెరువు కోసం వాడుకుంటోంది. కాంగ్రెస్ పార్టీ యొక్క వైఖరి స్పష్టమైనది. తెలంగాణ రైతులు భయపడాల్సిన అవసరం లేదు. ఈ కొరత కృత్రిమంగా సృష్టించబడింది. వాస్తవానికి ప్రతిఎకరానికి రెండు సంచుల యూరియానే సరిపోతుంది. అంతక ంటే ఎక్కువ వాడటం రైతులపై ఆర్థిక భారమే కాకుండా నేల ఆరోగ్యానికీ హానికరం. కాబట్టి సరఫరా కొనసాగించడమే కాకుండా, రైతులకు సరైన వినియోగం పై గ్రామస్థాయి కమిటీలు, పాక్స్, రైతు సేవా కేంద్రాల ద్వారా సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాము ఈ విధంగా అవగాహన పెంచడం ద్వారా, కేంద్రం సృష్టిస్తున్న కొరతనీ, భయాన్నీ కలిసి తిప్పికొడతాం. ఈ సంక్షోభం రాష్ట్ర ప్రభుత్వ సామర్థ్యలేమి కాదు, ఇది కేంద్రం చూపిస్తున్న అసహ కత, టీఆర్ఎస్ ప్రదర్శిస్తున్న స్వార్థం. బీజేపీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బంధనం చేయడానికి కొరత సృష్టిస్తోంది, బీఆర్ఎస్ మాత్రం దానికి తోడు రాజకీయ లాభం కోసం రైతుల కష్టాలను వాడుకుంటోంది. కానీ తెలంగాణ రైతులు నిజాన్ని తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలిచింది, పోరాడింది, రక్షించింది. ే

# మరో రంగాన్ని టార్గెట్ చేసిన ట్రంప్

వాషింగ్టన్: ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్ వంటి రంగాల తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు ఫర్నిచర్ పరిశ్రమపై దృష్టి సారించారు. విదేశాల నుంచి దిగుమతి అవుతున్న ఫర్నిచర్‌పై కొత్తగా భారీ సుంకాలు విధించేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన సూచనప్రాయంగా వెల్లడించారు. ఈ విషయంపై తమ ప్రభుత్వం ఒక కీలక విచారణను ప్రారంభించబోతోందని శుక్రవారం ప్రకటించారు. ఈ మేరకు తన 'ట్రూత్ సోషల్' ప్లాట్‌ఫామ్‌లో ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "అమెరికాలోకి దిగుమతి అవుతున్న ఫర్నిచర్‌పై మేం ఒక పెద్ద టారిఫ్ విచారణ జరుపుతున్నాం. రాబోయే 50 రోజుల్లోగా ఈ విచారణ ప్రక్రియ పూర్తవుతుంది" అని ఆయన పేర్కొన్నారు. ఫర్నిచర్‌పై ఎంత శాతం సుంకం విధించాలనేది ఇంకా నిర్ణయించలేదని, అయితే ఈ చర్య ద్వారా నార్త్ కరోలినా, సౌత్ కరోలినా, మిచిగాన్ వంటి రాష్ట్రాల్లో ఫర్నిచర్ పరిశ్రమను తిరిగి నిలబెట్టడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, అమెరికాలో ఫర్నిచర్ తయారీ రంగంలో జులై నాటికి 3,40,000 మంది పనిచేస్తున్నారు. ఈ సంఖ్య 2000 సంవత్సరంతో పోలిస్తే దాదాపు సగం మాత్రమే. ప్రస్తుతం అమెరికాకు ఫర్నిచర్ సరఫరా చేస్తున్న దేశాల్లో చైనా, వియత్నాం అగ్రస్థానంలో ఉన్నాయి. 2024లో అమెరికా ఏకంగా 25.5 బిలియన్ డాలర్ల విలువైన ఫర్నిచర్‌ను దిగుమతి చేసుకున్నట్లు ట్రేడ్ నివేదికలు చెబుతున్నాయి. జనవరిలో ఉత్పత్తులపై కొత్త సుంకాలను విధిస్తూ వస్తున్నారు. ఇప్పటికే ఫార్మాస్యూటికల్స్, చిప్స్, కీలకమైన ఖనిజాలు వంటి అనేక ఉత్పత్తుల దిగుమతులపై జాతీయ భద్రత దృష్ట్యా విచారణలు కొనసాగుతున్నాయి. దేశాలవారీగా విధించే సుంకాలకు కొన్నిసార్లు చట్టపరమైన సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, ఇలా ఒక రంగంపై విచారణ జరిపి విధించే టారిఫ్‌లకు పటిష్ఠమైన చట్టపరమైన ఆధారం ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ కొత్త సుంకాలు అమల్లోకి వస్తే, దిగుమతిదారులపై భారం పెరిగి, అమెరికాలో ఫర్నిచర్ ధరలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# అమెరికాలో బస్సు బోల్తా.. ఐదుగురు దుర్మరణం



న్యూయార్క్: అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నయాగరా జలపాతం అందాలను చూసి, న్యూయార్క్‌కు తిరిగి వె ళ్తున్న టూరిస్టు బస్సు పెంబ్రోక్ సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఐదుగురు మృతిచెందగా, పలువురు గాయపడ్డారు. బస్సుపై డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో అదుపుతప్పి బోల్తా పడిపడిందని అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిలో 1 నుంచి 74ఏండ్ల మధ్య వయస్కులు ఉన్నారని, వారందరిని ఎయిర్ అంబులెన్స్‌లో దవాఖానకు తరలించామని చెప్పారు.

మృతుల్లో చిన్నారులుఎవరూ లేదని తెలిపారు. ప్రమాద సమయంలో బస్సు లో54 మంది ఉన్నారని, మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఈఘటన జరిగిందని ఆండ్రే రే అనే పోలీసు అధికారి వెల్లడించారు. పర్యాటకు ల్లో అత్యధికులు భారత్, చైనా, ఫిలిప్పీన్స్ కు చెందిన వారు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఈ ఘటనతో న్యూయార్క్ హైవేపై వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఇదొక విషాద ఘటన అని న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ పేర్కొన్నారు. తమయంత్రాంగం సహాయక చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రమాదానికి సంబంధిం చి ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# బెంగళూరులో ఆపిల్ భారీ ప్రాజెక్ట్..!

బెంగళూరు: ఆపిల్, ప్రపంచంలోని అతిపెద్ద టెక్ దిగ్గజాల్లో ఒకటి, భారతదేశంలో ఇప్పటికే ఉత్పత్తి ప్రారంభించింది. తాజాగా భారత మార్కెట్‌ను మరింత సద్వినియోగం చేసుకునే లక్ష్యంతో విస్తరణకు ప్రణాళిక సిద్ధం చేసింది. భారీగా పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమవుతోంది. బెంగళూరులో 2.7 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో కొత్త కార్యాలయ స్థలాన్ని పదేళ్ల లీజు ఒప్పందంతో సొంతం చేసుకుం ది. ఈఒప్పందం విలువ విలేవే రూ.1,000 కోట్లకు పైగా ఉండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యాలయం తొమ్మిది అంతస్తుల్లో విస్తరించి ఉండి, పార్కింగ్, ఇతర సౌకర్యాలను కలిగి ఉంది. నెలకు రూ.6 కోట్ల రెంట్‌తో, ఇది భారతదేశంలో అతిపెద్ద కార్యాలయ లీజు ఒప్పందాల్లో ఒకటిగా నిలిచింది. ఈ లీజు ఒప్పందం ఆపిల్ భారత్‌పై దీర్ఘకాలిక నిబద్ధతను సూచిస్తుంది. 2.7 లక్షల చదరపు అడుగుల స్థలం కోసం రూ. 1,000 కోట్ల విలువైన పదేళ్ల ఒప్పందం అనేది ఒక సాధారణ రియల్ ఎస్టేట్ ఒప్పందం కాదు. నెలవారీ రూ. 6 కోట్ల రెంట్, సంవత్సరానికి నిర్దిష్ట శాతం పెరుగుదలతో, ఈ ఒప్పందం ఆర్థిక దృష్ట్యా భారీగా ఉందని చెప్పవచ్చు. ఈ కొత్త కార్యాలయం ఆపిల్ యొక్క ఇంజనీరింగ్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్‌అండ్‌డీ), సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ బృందాలకు స్థలం కల్పిస్తుంది. బెంగళూరు, భారతదేశ టెక్ రాజధానిగా పిలవబడే నగరం, దాని నైపుణ్యం కలిగిన టెక్ ప్రొఫెషనల్స్, ఆవిష్కరణలకు కేంద్రంగా ఉండటం వల్ల ఆపిల్ ఈ నగరాన్ని ఎంచుకుంది. ఈ కార్యాలయం ఆపిల్ ఉత్పత్తుల అభివృద్ధి, ముఖ్యంగా ఐఫోన్, ఇతర టెక్ సొల్యూషన్స్‌కు సంబంధించిన పరిశోధనలను మరింత వేగవంతం చేస్తుంది. ఇది స్థానిక ఉద్యోగులకు కొత్త అవకాశాలను సృష్టిస్తుంది, దీనివల్ల బెంగళూరు, భారతదేశంలోని టెక్ రంగం మరింత బలోపేతమవుతుంది. ఆపిల్ ఇప్పటికే భారతదేశం నుంచి ఐఫోన్‌ల ఎగుమతిలో అగ్రగామిగా ఉంది. ఈ కొత్త కార్యాలయం ద్వారా, ఆపిల్ తన ఉత్పాదన, ఎగుమతి సామర్థ్యాన్ని మరింత పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలోని తయారీ కేంద్రాల నుంచి ఐఫోన్‌లను ప్రపంచ మార్కెట్‌లకు ఎగుమతి చేయడం ద్వారా, ఆపిల్ భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారం అందిస్తోంది. ఈ కార్యాలయం ద్వారా స్థానిక ఉత్పాదన, ఆవిష్కరణలు, ఎగుమతులు మరింత ఊపందుకుంటాయని పరిశ్రమ నిపుణులు మాత్రమే కాక, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ఒక వరంగా ఉంటుంది.

# సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు అందరూ విధిగా చేసుకోవాలి

### డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు




**జమ్మికుంట,తెలంగాణ దిశ :**జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని ఎంప్లాయిస్ కాలనీ, కృష్ణ కాలనీ, కూడలి వద్ద జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు (సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు) నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్ లో ఐసిటిసి విభాగం పాల్గొని హెచ్ఐవి,హెపటైటిస్ బి వంటి పరీక్షలు చేసి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది, అలాగే ఆరోగ్య శాఖ సిబ్బంది బిపి, షుగర్, టి.బి మలేరియా,డెంగ్యూ పరీక్షలు చేసి మందులు అందించడం జరిగింది ఈ శిబిరాన్ని హుజురాబాద్ డిప్యూటీ డిఎం హెచ్ ఓ,డాక్టర్ చందు, సందర్శించారు, ఈ సం దర్భంగా డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు హెచ్ఐవి, హెపటైటిస్ బి,టి బి, షుగర్ పరీక్షలు విధిగా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని బీపీ, షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని మలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, డ్రైడే ప్రత్యేకత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, డాక్టర్ ఫర్హానుద్దీన్, హెల్త్ హెడ్యుకేటర్, మోహన్ రెడ్డి, సూపర్వైజర్స్ రత్నకుమారి, దేవేందర్ రెడ్డి, ఐ సి టి సి కౌన్సిలర్ మహిపాల్, ల్యాబ్ టెక్నీషియన్స్ రామకృష్ణ, ఇబ్రహీం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎం రాధా, మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలి



**భద్రాద్రి కొత్తగూడెం,తెలంగాణ దిశ :**జిల్లాకలెక్టర్ జితేష్ వి.పాటిల్ మణుగూరులోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల మరియు తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చే శారు. కలెక్టర్ తరగతి గదులు,భోజనశాల, వసతిగృహాలు,పాఠశా లపరిసరాల నుసమగ్రం గాపరిశీలించారు.హాస్టల్ తనిఖీ సమయం లో విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత,త్రాగునీరు, మంచం,దుప్పట్లు,స్నానాల గదులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బం దులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించా లని కలెక్టర్ సూచించారు. తరగతి గదులను సందర్శిం చిన ఆయన, విద్యార్థుల చదువుపై ఆసక్తి, ఉపాధ్యాయుల బోధన, అభ్యాస స్థాయి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ప్రభుత్వమందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠ్యబోధనతో పాటు పోటీ పరీక్షల శిక్షణను కూడా అందించాలని ఆయన గైడ్ చేశారు.

# ఓ వైపు ఆకలి చావులు.. మరోవైపు





**- బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్న పాలస్తీనియన్లు**

**- కొనసాగుతున్న ఇజ్రాయిల్ మారణకాండ**

గాజాస్ట్రిప్ : ఓవైపు ఆకలి చావులు.. మరోవైపు భీకర దాడులు. గాజా స్ట్రిప్‌లో అనునిత్యం కన్పిస్తున్న దృశ్యాలివి. మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఆకలిలో విలవిలలాడిపోతుంటే మరోవైపు ఇజ్రాయిల్ సైనికులు ఏ మాత్రం కనికరం చూపకుండా అమానుషంగా దాడులు చేస్తూనే ఉన్నారు. సహాయ పంపిణీ కేంద్రాల వద్ద బారులు తీరిన అన్నార్తులు, సామాన్య ప్రజలను కూడా వదలడం లేదు. గాజాను బలవంతంగా ఖాళీ చేయించడమే ఇజ్రాయిల్ ఉద్దేశం. అదే జరిగితే పది లక్షల మంది నిరాశ్రయులవుతారు. వేలాదిమంది ప్రజలు ఇప్పటికే ప్రాణభయంతో పరుగులు తీస్తున్నారు. నగర శివారులో జనసమ్మర్దం అధికంగా ఉండే సబ్రా, తుఫా వంటి ప్రాంతాలు బాంబుల మోతతో దద్దరిల్లిపోతున్నాయి. గాజా నగరంలో సేవలు అందిస్తున్న వైద్య సిబ్బందిని సైతం బహిష్కరించాలని ఇజ్రాయిల్ ప్రయత్నిస్తోంది. 2023 అక్టోబరులో ఇజ్రాయిల్ దాడులు మొదలైనప్పటి నుంచి నేటి వరకూ ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 62,686కు చేరింది. 1,57,951 మంది గాయాల పాలయ్యారు. గత నెల రోజులుగా ఇజ్రాయిల్ ముమ్మరంగా దాడులు చేస్తోంది. మృతులు, క్షతగాత్రుల్లో అత్యధికులు చిన్నారులు, మహిళలేనని స్వచ్ఛంధ సంస్థలు అంచనా వేస్తున్నాయి. నెట్‌జారిమ్ కారిడర్ ప్రాంతంలో ఇజ్రాయిల్ సైన్యం చేసిన దాడుల్లో మరో నలుగురు ప్రాణాలు కోల్పో యారు. గాజా హ్యూమానిటేరియన్ ఫౌండేషన్ (జిహెచ్‌ఎఫ్) నిర్వహిస్తున్న సహాయ పంపిణీ కేంద్రం వద్ద వేచిచూస్తున్న పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ సైన్యం విచక్షణారహితంగా కాల్పులు జరిపిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

గాజా ప్రజలకు కాళరాత్రులే: గాజా ప్రజలు భయంతో నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తోంది. ఇజ్రాయిల్ సైన్యం దాడులతో నిరంతరాయంగా పేలుడు శబ్దాలు వినిపిస్తూనే ఉన్నాయి. గాయాల పాలైన వారితో ఆస్పత్రులు నిండిపోతున్నాయి. పేలుళ్ల ధాటికి గాలిలో దట్టమైన పొగ వ్యాపిస్తోంది. ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. చాలా మంది ఊపిరి అందక బాధపడుతున్నారు.

ఆకలికి తాళలేక ఇప్పటి వరకూ 289 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని గాజా స్ట్రిప్‌లోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ డైరెక్టర్ మునిర్ అల్-బర్ష్ తెలిపారు. వీరిలో 115 మంది చిన్నారులే. గత 24 గంటల్లో 64 మృతదేహాలను ఆస్పత్రులకు తీసుకొచ్చారు. అనా రోగ్యాల బారిన పడిన వారికి వైద్య సేవలు కూడా అందడం లేదు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులు కూడా ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. నవజాత శిశువులు, చంటిపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కళ్ల ఎదుటే ప్రాణాలు విడుస్తున్న చిన్నారులు: గర్భిణులకు అవసరమైన పోషకాహారం లభించకపోవడంతో వారికి పుట్టిన పిల్లలు కూడా అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఆకలికి తాళలేక చిన్నా రులు కళ్ల ఎదుటే ప్రాణాలు విడుస్తున్నా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో తల్లిదండ్రులు ఉండిపోతున్నారు. నగరంలోని సహాయ గిడ్డంగులు ఖాళీగా దర్శనమిస్తున్నా యి. ఇజ్రాయిల్ ఆంక్షల కారణంగా ఆహారం, మందులు, ఇతర అత్యవసర సామగ్రి సరఫరాలు నిలిచిపోయాయి.

వివిధ దేశాల్లో నిరసనలు: గాజా నగరంలో ఇజ్రాయిల్ సృష్టించిన క్షామాన్ని నిరసిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతోంది. గాజాలో మారణహోమాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆస్ట్రేలియాలోని 20 నగరాల్లో ప్రదర్శనలు నిర్వహించారు. బ్రిస్బేన్‌లో జరిగిన ప్రదర్శనలో పాల్గొన్న వేలాది ప్రజలు గాజాలోని అన్నార్తులకు తక్షణమే సాయం అందించాలని, కాల్పుల విరమణ ప్రకటించాలని నినాదాలు చేశారు. ఇజ్రాయిల్‌లో కూడా నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. యుద్ధాన్ని ఆపాలంటూ టెల్ అవీవ్‌లో వేలాదిమంది ర్యాలీ తీశారు. అనేక యూరోపియన్ నగరాలలో కూడా ఇజ్రాయిల్ చర్యలను నిరసిస్తూ ప్రదర్శనలు నిర్వహించారు.

# విశాఖ చుట్టూ టౌన్ షిప్స్



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :** ప్రభుత్వం సరికొత్త ఆలోచనలు చేస్తోంది. ముఖ్యంగా నగరీకరణ పై దృష్టి పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాలు మరింతగా విస్తరించాలని భావిస్తోంది. నగరాల చుట్టూ కొత్తగా థీమ్ బేస్డ్ పట్టణాలు, టౌన్ షిప్ లు, సిటీస్ నిర్మించాలన్న ఆలోచన చేస్తోంది. నగర జనాభా పెరుగుతున్న దృష్ట్యా.. వారి అవసరాలకు అనుగుణంగా ముందే సౌకర్యాలు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఇప్పటికే నీతి ఆయోగ్ విశాఖను ప్రత్యేక గ్రోత్ సిటీగా గుర్తించింది. నగరానికి అనుసంధానంగా పట్టణాలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దాదాపు 1000 ఎకరాల్లో భూమిని సేకరించనుంది. ఈ విధానాన్ని ఇతర నగరాల్లో కూడా అమలు చేయనున్నారు.విశాఖ నగరం చుట్టూ కొత్త తరహా పట్టణాలు రాబోతున్నాయి. అనకాపల్లి తో పాటు విజయనగరం ప్రాంతాల్లో థీం బేస్డ్ పట్టణాలను, సిటీలను, టౌన్ షిప్ లను అభివృద్ధి చేయనున్నారు. ఐటి, వైద్యం, పర్యాటక రంగం వంటి వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ప్రైవేట్ సంస్థలను ఆశ్రయిస్తారు. ప్రస్తుతం విశాఖ జనాభా 21 లక్షలకు దాటింది. ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. అందుకే చుట్టుపక్కల ప్రాంతాల్లో కొత్త పట్టణాలు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. విశాఖ పరిసర ప్రాంతాల్లో.. విజయనగరం తోపాటు అనకాపల్లి జిల్లాలు ఉన్నాయి. అక్కడ దాదాపు1000 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూములను గుర్తించారు. భూ సమీకరణ పథకం ద్వారా ప్రైవేటుభూములను సమీకరిస్తారు. భూమియజమానులకు నష్టపరి హారం అందిస్తారు. అయితే ఇలా గుర్తించిన భూముల్లో ఐటి,పర్యాట కం,వైద్యం,వినోదం, వాణిజ్యం, పరిశ్రమలు వంటి విభిన్న రంగాల్లో అభివృద్ధి చేస్తారు. ప్రైవేటు సంస్థలు పెట్టుబ డులు పెట్టడానికి ప్రభుత్వం ఆహ్వానం పలుకుతోంది. తద్వారా స్థానికు లకు సైతం ఉద్యోగాలులభిస్తాయి. ఎప్పటికీ నీతి ఆయోగ్ సిఫార్సులలో విశాఖ కుచోటు దక్కింది. గ్రోత్ సిటీగా గుర్తింపు సాధించింది.అయితే ఇటువంటి నగరాలలో అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో కోట్లు కేటాయించింది. దీని ద్వారా థీమ్ ఆధారిత నగర నిర్మాణాలు సులువు అవుతాయని అధికారులు భావిస్తున్నారు.

# ఆగని ఎమ్మెల్యేల తప్పిదాలు?

**అనంతపురం,తెలంగాణ దిశ :** కూటమి ప్రభుత్వం ఏర్పాట యిన తర్వాత ఏడాదిలోనే అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. అయితే ప్రభుత్వ పరంగా కాదు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కాదు. కేవలం ఎమ్మెల్యేల వల్లనే పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ఎమ్మెల్యేలో చాలా మంది పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్నారు. లెక్కలేని తనం వారిలో కనిపిస్తుంది. నియోజకవర్గానికి తామే బాస్ లుగా వ్యవహరిస్తున్నారు. తాము ఎన్నికయింది ఎవరి వల్లనన్నది గుర్తించని పరిస్థితుల్లోకి కొందరు ఎమ్మెల్యేలు వచ్చేశారు. అందుకే టీడీపీ నాయకత్వానికి ఈ ఎమ్మెల్యేలతో ఇబ్బందికరంగా మారింది. నిజానికి చెప్పాలంటే చంద్రబాబు నాయుడు గత మూడు దఫాలు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు తలెత్తని వివాదాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి నాడు ఎమ్మెల్యేలు ఒక పద్ధతిని పాటించేవారు. నియోజకవర్గాల్లో ఎలాంటి అవినీతి పనులకు, అక్రమాలకు వేలు పెట్టేవారు కాదు. అవసరమనుకుంటే స్థానిక నియోజకవర్గ ప్రజలకు సాయం చేసి వారి మన్ననలను పొందేవారు. కాకుంటే బయట ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకోవడంతో పాటు ఏదో ఒక పెద్ద పైరవీని చేసుకుని తాము ఎన్నికల్లో ఖర్చు పెట్టుకున్న మొత్తాన్ని తిరిగి రాబట్టుకునే ప్రయత్నం చేసేవారు. అప్పట్లో ఇవేమీ బయటకు వచ్చేవి కావు. కానీ ఇప్పుడు ఇలా కాదు. నియోజకవర్గాల్లోనే ఎమ్మెల్యేలు దుకాణాలు తెరిచారు. ఇసుక, మద్యం ఏ విషయంలోనూ వేలు పెట్టకుండా ఉండలేకపోతున్నారు. నియోజకవర్గం ప్రజల వద్దనే చేతులు కూడా చాచేవారు కూడా లేకపోలేదు. దీనికి తోడు హంగామా, అనుచరుల ముందు ఎమ్మెల్యే అని చెప్పుకోవడానికి చేస్తున్న వీరంగం చేస్తున్నారు. వీరిని కంట్రోల్ చేయడం నాయకత్వానికి కూడా సాధ్యం కాదు. అలవాటు పడిన ప్రాణం ఊరికే ఉండదు.అందుకే ఎమ్మెల్యేలు చేసిన తప్పులను ఒక్కొక్కటిగా నాయకత్వం లెక్క పెట్టుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నారు.పార్టీ నుంచి సస్పెండ్ చేసుకుంటూ పోతే చాలా మందిని చేయాల్సి వస్తుంది.అందుకే వార్నింగ్‌లతో సరిపెడుతున్నారు. అయితే ప్రస్తుతం ఉన్నఎమ్మె ల్యేల్లో చాలా మందికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు దొరకడం కూడా కష్టమేనని అంటున్నారు. మొన్నటి ఎన్నికల్లోనే చంద్రబాబు సీనియర్ నేతలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టారు. ఈసారి ఇప్పుడు వివాదాల్లో చిక్కుకుంటున్న వారికి మాత్రం నో టిక్కెట్ అన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న టాక్. కార్యకర్తల అభిప్రాయం కూడా ఇలాగే ఉండటంతో నాలుగేళ్లు వీరు ఏం చేసినా వార్నింగ్ లతో సరిపెట్టాల్సిందే. అంతే తప్ప చర్యలుండవు. అసలు చర్యలు ఎన్నికల్లోనే.



# పార్థివ దేహానికి నివాళు లర్పించిన కాంగ్రెస్ నాయకులు

**కమాన్ పూర్,తెలంగాణ దిశ :** ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు జంగేటి రాములు పార్థివదేహాన్ని నివాళులర్పించారు. ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో ఐకెపి బుక్ కీపర్ జంగిటి తిరుపతి వాళ్ల తండ్రి,కాంగ్రెస్ నాయకులు మాజీ వార్డు సభ్యులు జంగిటి రాములు మృతి చెందగా వారి పార్థివదేహానికి ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ,కమాన్ పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్యలు పూలమాల వేసి ఘన నివాళులుఅర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడంజరిగింది.ఈ కార్యక్రమంలో వారి వెంట పోతారం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్ర మల్లయ్య,మాజీ ఎంపీటీసీలు బండ సమ్మయ్య,నెత్తెట్ల భారత లక్ష్మి కొమురయ్య,కాంగ్రెస్ నాయకులు చెల్కల ఓదెలు,కోటగిరి శ్రీశైలం,నర్ర రాజేష్,చెల్కల నరేందర్,కిషన్,నెత్తెట్ల శ్రావణ్,రమేష్,ఇట్టం గట్టయ్య, బత్తుల మల్లయ్య తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు



# పూరీ క్షేత్రం పేరిట నకిలీ వెబ్‌సైట్ దోపిడీ!



విశ్వంభర, పూరీ: ఒడిశాలోని ప్రముఖ పూరీ జగన్నాథ ఆలయంలో ఆన్‌లైన్ పూజల పేరిట భక్తులను మోసం చేస్తున్న ఓ నకిలీ వెబ్‌సైట్‌ను పోలీసులు గుర్తించారు. శ్రీక్షేత్రంలో ప్రత్యేక పూజలు, దర్శనం, నైవేద్య సమర్పణ తదితర సేవలు అందిస్తామంటూ తప్పుడు ప్రకటనలతో ఆ వెబ్‌సైట్ రూ.వేలల్లో దోపిడికి పాల్పడుతోందని పూరీ ఎస్పీ ప్రతీక్ సింగ్ తెలిపారు. ఈ వ్యవహారం గుట్టు రట్టు కావడంతో.. సైబర్ బృందాన్ని అప్రమత్తం చేసినట్లు వెల్లడించారు. ఆ వెబ్‌సైట్‌నుబ్లాక్ చేసి, కేసుదర్యాప్తునకు చర్యలుతీసుకుంటున్నట్లు చెప్పారు."జగన్నాథుని దర్శనం, ప్రత్యేక పూజలు తదితర సేవలు అందిస్తామంటూ తప్పుడు ప్రకటనలు ఇచ్చే నకిలీ వెబ్‌సైట్‌లకు భక్తులు దూరంగా ఉండాలి. మోసపూరిత ప్రకటనలకు ఆకర్షితులు కావొద్దు. ఆలయ యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించే ఛానెళ్ల ద్వారా సేవలను ధ్రువీకరించుకోవాలి. అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలి. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో హోటళ్లను బుక్ చేసుకునే సమయంలో మరిన్ని జాగ్రత్తలు అవసరం.

## పేరుకుపోతున్న

# డిఏ బకాయిలు


## ఉద్యోగుల్లో ఆందోళన!

**అమరావతి,తెలంగాణ దిశ :** ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన డిఏ బకాయిలు పేరుకుపోతున్నాయి. ఇప్పటివరకు మూడు డిఏలు పెండింగ్లో ఉండగా, నాలుగో డిఏ కూడా కొద్ది రోజుల్లో జత కాబోతోంది. దీనితో కలిపితే వది నుండి 12 వేల కోట్ల రూపాయలు ఉద్యోగులకు చెల్లించాల్సిఉంటుందని ఆర్థికశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో బకాయిలు పేరుకుపోవడం పట్ల ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ బకాలు కోసం ఎన్నిసార్లు వినతులు చేసుకున్నా ఫలితం ఉండటం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2018లో 2.73 శాతంగా ఉన్న డిఏ 2023 జూలై నాటికి 33.67 శాతానికి చేరుకుంది. అయితే అప్పటి నుంచి డిఏ విడుదల కావడం లేదు. అనేక సార్లు ఉద్యోగులతో ఆర్థికశాఖ సమావేశాలు నిర్వహిం చడం, మధ్యలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ భేటీలు జరగడం, వాటిల్లో ఉద్యోగులు తమ డిమాండ్లను వెల్లడించడం మాత్రమే కనిపించింది తప్ప పరిష్కారం మాత్రం కనిపించలేదు. రెండు రోజుల క్రితం జరిగిన జెఎన్ సి సమావేశంలో ఇదే అంశంపై చర్చ జరిగింది. ఆ మరుసటి రోజు జరిగిన మంత్రివర్గ భేటీలో డిఏల ప్రకటన ఉంటుందని ఆశగా ఎదురుచూసినప్పటికీ నిరాశ తప్పలేదు. ఇదే సమయం పిఆర్ సి కమిషన్ నియామకం జరిగినప్పటికీ, ఎప్పుడు చర్చలు ఉంటాయి. ఎప్పుడు నివేదిక ఉంటుంది. ఎప్పుడు అమలులోకి వస్తుందో తెలియని పరిస్థితి ఉందని ఉద్యోగులు వాపోతున్నారు.

# బదిలీల్లో కులం రంగులు..?

**శ్రీకాకుళం,తెలంగాణ దిశ :** శ్రీకాకుళం జిల్లాలో వివాదాస్పదమైన ఓ కేజీబీవీ ప్రిన్సిపాల్ బదిలీ కొత్త మలుపు తిరిగింది. జిల్లాలో ఎప్పటి నుంచి నలుగుతున్న కళింగ వర్సెస్ వెలమ మరోసారి తెరపైకి వచ్చింది. ఈ బదిలీ వ్యవహారంపై స్పందించిన దువ్వాడ శ్రీనివాస్‌సంచలన వ్యాఖ్యలు చేశారు. కళింగ నాయకులను తొక్కేస్తున్నారని ఆరోపించారు. ఇది జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ అవుతోంది. శ్రీకాకుళం ప్రశాంతతకు మారు పేరు. అక్కడ రాజకీయం కూడా అంతే కూల్‌గా ఉంటుంది. వివాదాలు పెద్దగా ఉండవు. కానీ ఈ మధ్య కాలంలో అమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై తీవ్రమైన ఆరోపణలు వచ్చాయి. లోలుగు కేజీబీవీలో పని చేస్తున్న ప్రిన్సిపాల్ బదిలీ ఆయన మెడకు చుట్టుకుంది. ఆమెను కంచిలి కేజీబీవీకి బదిలీ చేయడంతో వివాదం రాజుకుంది. తనపై కక్ష పూరితంగా ఎమ్మెల్యే సిఫార్సుతోనే తనను బదిలీ చేశారని ప్రిన్సిపాల్ సౌమ్య ఆరోపించారు. అంతే కాకుండా ఆమె ఆత్మహత్యాయత్నం కూడా చేశారు. సౌమ్య ఆత్మహత్యాయత్నంతో వివాదం రాజకీయ రంగు పులుముకుంది. వైసీపీ దీన్ని తమకు అనుకూలంగా మార్చుకొని కూన రవికుమార్‌ను టార్గెట్ చేసింది. అధికారంలో ఉన్నామనే అహంకారంతో విచ్చలవిడిగా ఉద్యోగులపై కక్షసాధింపులకు దిగుతున్నారని వైసీపీ అనుకూల మీడియా స్టోరీలు ప్రచురించింది. ఇప్పటి వరకు రాజకీయాల్లో యాక్టివ్‌గా లేని ధర్మాన కృష్ణదాసు సౌమ్యను పరామర్శించారు.కట్ చేస్తే సీన్‌లోకి వైసీపీ బహిష్కృత నేత ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వచ్చారు. కూన రవికుమార్‌కు ఆయన మద్దతు ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని అలాంటి బదిలీల్లో వెళ్లేందుకు సిద్ధంగా ఉండే ఎవరైనా ఉద్యోగాల్లో చేరుతారని చెప్పుకొచ్చారు. కానీ సౌమ్య విషయంలో రాద్ధాంతం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని చెప్పుకొచ్చారు.అటు కింజరాపు, ఇటు ధర్మాన ఫ్యామిలీపై దువ్వాడ శ్రీనివాస్ తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు."జిల్లాలో వారం రోజులుగా ఒక ట్రాన్స్‌ఫర్ చర్చనీయాంశంగా మారింది. ఒక ట్రాన్స్‌ఫర్ కోసం ఇంత రచ్చ జరగడం ఎప్పుడూ చూడలేదు. కలెక్టర్ చేసిన ట్రాన్స్‌ఫర్‌పై ఎందుకు రచ్చ జరుగుతోంది. ట్రాన్స్‌ఫర్ సహజమే కదా. మరి ఇది ఎందుకు పొలిటికల్ వార్‌లా మారింది. కులాల ప్రస్తావన ఎందుకు వచ్చింది. దాడులు ఎందుకు జరుగుతున్నాయి? తటస్థ ఎమ్మెల్సీగా పరిశీలిస్తే చాలా విషయాలు వెలుగు చూశాయి. జిల్లావ్యాప్తంగా ఒక కులంపై దాడులు జరుగుతున్నాయి. టెక్కలి నియోజకవర్గంలో మరింత ఎక్కువగా ఉంది. అటెండర్ నుంచి ఆర్డీవో వరకు ఒక కులం వాళ్లే ఉన్నారు. అది మంత్రి కులానికి చెందిన వారు. మిగతా కులాలపై వేధింపులు సర్వసాధారణమైపో యాయి. నియంత్రుత్వపాలన సాగుతోంది. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. " అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కళింగ కులానికి చెందిన నాయకులు ఎదుగుదల చూడలే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు దువ్వాడ శ్రీనివాస్. మంత్రి అచ్చెన్న చెప్పిన వెంటనే కృష్ణదాసు సౌమ్యను పరామర్శించారని ఆరోపించారు. అచెన్న బాధితుడైన అధికారిని మాత్రం ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నిం చారు. ఆయన ఏమన్నారంటే" మంత్రి అచ్చెన్న నిర్వాకం అందరికీ తెలిసిందే. వ్యవసాయ పనిముట్లు ఇచ్చే కంపెనీలతో డైరెక్ట్ మీటింగ్ పెట్టమని పేషీలో ఉన్న రాజమోహన్‌పై ఒత్తిడి తెచ్చారు. అది ఆయన చేయలేక ఒత్తిడి భరించలేక లెటర్ సెలవుపై వెళ్లిపోయారు. దీనిపై కృష్ణదాస్ ఏం చేస్తున్నారు. ఆయన్ని ఎందుకు పరామర్శించలేదు. అచ్చెన్న చెప్పాడని సౌమ్యను పరామర్శించారు. రాజమోహన్ అనుభవించింది మానసిక ఒత్తిడి కాదా... మంత్రి అచ్చెన్నపై విమర్శలు చేయరా. ఎందుకు ఒకే కులాన్ని టార్గెట్ చేస్తున్నారు." కులాన్ని టార్గెట్ చేస్తున్నారని తమ బుర్రల్లోకి వెళ్తే మాత్రం గేమ్ స్టార్ట్ చేస్తామని ధర్మాన, అచ్చెన్నకు వార్నింగ్ ఇచ్చారు దువ్వాడ. "ఎవడిపై రౌడీయిజం చేయాలని అనుకుంటున్నారు. ఇదే జరిగితే అది మా బుర్రల్లోకి ఎక్కింది అంటే మాత్రం కచ్చితంగా ధర్మాన ప్రసాదరావు, కృష్ణదాస్, అచ్చెన్నకు వార్నింగ్ ఇస్తున్నాను. మేం గేమ్ స్టార్ట్ చేస్తాం. మరో ఉద్యమం ప్రారంభమవుతుంది. జాతికి నష్టం జరుగుతుంటే కచ్చితంగా నేను నిలబడతాను. ఆ జాతితోపాటు మిగతా కులాలను అన్నింటినీ ఏకం చేస్తాం. ప్రాణత్యాగాలు చేయడానికైనా సిద్ధం. కొందరు చీడపురుగులను వాడుకొని కులంలో చిచ్చు రేపాలని చూస్తారు. వారిని కూడా టార్గెట్ చేస్తాం. కళింగ జాగృతి కోసం ముందడుగు వేస్తాం. కళింగ కులస్తుడిని కాబట్టే వైసీపీ నుంచి తనను సస్పెండ్ చేశారని ఆరోపించారు దువ్వాడ. తాను ఉన్నన్ని రోజులు వారికి మునుగడ ఉండదనే ఈ చర్యకు పాల్పడ్డారని పేర్కొన్నారు. అయినా తాను వెనక్కి తగ్గబోనని అన్నారు. "నేను కళింగ కులానికి చెందిన వాడినని సస్పెండ్ చేశారు. స్పీడ్‌గా ఉంటానని సస్పెండ్ చేశారు. నేను ఉంటే వారి ఉనికి ఉండదని సస్పెండ్ చేశారు. నన్ను ఎదుర్కొని దమ్ము లేక సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేస్తే హైదరాబాద్ వెళ్లి బట్టలు మడత పెట్టుకుంటానని అనుకున్నారు. కానీ రాజకీయాలలో మడతేయడానికి వచ్చాను. కులాన్ని వాడుకోవాలనుకుంటే ఎప్పుడో వాడుకునే వాడిని. ఇప్పుడు మాత్రం అన్ని కులాలను వాడుకుంటాను. అన్ని కులాలకు నాయకత్వం వహిస్తాను. కళింగ కులానికి అన్యాయం జరగడంతో ఇతర కులాలు కూడా నష్టపోతున్నాయి. అన్ని కులాలకు బాసటా ఉంటూ ముందు ఉండి నడిపిస్తాం. " అని అన్నారు.

# గంట చూసినా గండమే!



డిజిటల్ కంటి ఒత్తిడి.. ఆధునిక ఆరోగ్య సంక్షోభంగా మారుతున్నది. రోజుకు ఒక గంటసేపు స్మార్ట్‌ఫోన్‌తో గడిపినా.. ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. మానసిక, శారీరక ఇబ్బందులను కలిగిస్తున్నది. 'జర్నల్ ఆఫ్ ఐ మూమెంట్ రీసెర్చ్'లో ప్రచురితమైన తాజా అధ్యయనం.. ఈ విషయాన్ని వెల్లడించింది. రీల్స్ చూడటం, ఈ బుక్స్ చదవడం లాంటివి.. తీవ్రమైన కంటి అలసట, ఆందోళనతోపాటు నిద్ర సమస్యలనూ కలిగిస్తున్నట్లు తేల్చింది. భారతీయ యువతలో స్మార్ట్‌ఫోన్ వాడకం, కంటి సమస్యలపై ఈ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రోజుకు కనీసం గంటసేపు స్మార్ట్‌ఫోన్ వినియోగిస్తున్న వారి హెల్త్ డేటాను పరిశీలించారు. స్మార్ట్‌ఫోన్‌లో ఈ-బుక్ రీడింగ్, వీడియోలు చూడటం, సోషల్ మీడియా రీల్స్ (చిన్న వీడియోలు) ఉపయోగించడం లాంటి కార్యకలాపాలను రికార్డ్ చేశారు. ఈ సర్వేలో పాల్గొన్నవారిలో 60 శాతం మంది స్మార్ట్‌ఫోన్‌ను ఎక్కువసేపు ఉపయోగించిన తర్వాత తీవ్రమైన అసౌకర్యాన్ని అనుభవించినట్లు చెప్పారు. కంటి అలసట, మెడ నొప్పి, చెయ్యి లాగడం లాంటి లక్షణాలు ఉన్నట్లు వెల్లడించారు. 83 శాతం మందిలో ఆందోళన, నిద్రాభంగం, మానసిక అలసట వంటి రుగ్మతలను ఎదుర్కొంటున్నట్లు చెప్పుకొచ్చారు. ఇందుకు గల కారణాలను అధ్యయనకారులు వివరిస్తూ.. సోషల్ మీడియా రీల్స్ స్మార్ట్‌ఫోన్ స్క్రీన్ వైవిధ్యాలను పెంచుతాయని అంటున్నారు. వీడియోలకు తగ్గట్టుగా స్క్రీన్ బ్రైట్‌నెస్ పెరగడం, తగ్గడం జరుగుతుంది. ఇక ఈ బుక్స్‌లో చిన్నచిన్న అక్షరాలను చదవడం.. కళ్లపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇలాంటి మార్పుల కారణంగా కనుపాప తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

ఇక ఒకేసారి 20 నిమిషాలకు మించి స్మార్ట్‌ఫోన్ వాడితే.. శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. డిజిటల్ పరికరాలు విడుదలచేసే నీలికాంతికి ఎక్కువసేపు గురికావడం వల్ల కంటి అలసట, నిద్ర రుగ్మతలు, దృశ్య సంబంధిత సమస్యలు వస్తాయని సర్వే ప్రతినిధులు హెచ్చరిస్తున్నారు. డిజిటల్ పరికరాలపై గడిపే సమయం మాత్రమే కాకుండా.. ఉపయోగిస్తున్న కంటెంట్ కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఈ క్రమంలో స్మార్ట్‌ఫోన్ వినియోగంపై నియంత్రణ ఉండాలని సూచిస్తున్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ రణం

## 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన



**విశాఖపట్టణం,తెలంగాణ దిశ :**విశాఖ స్టీల్ ప్లాంట్ చుట్టూ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ప్రైవేటీకరణ అంశం గత కొన్నేళ్లుగా కుదిపేస్తోంది. అయితే ఈ ప్లాంట్ విషయంలో మాత్రం కేంద్రం అనుసరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. కొద్ది రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం ఆర్థిక ప్యాకేజీ ప్రకటించింది. దీంతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అనేది జరగదని అంతా భావించారు. కూటమి నేతలుసైతం స్టీల్ ప్లాంట్ విషయంలో అనేక రకాలుగా భరోసా కల్పిస్తూ.. నమ్మకమైన ప్రకటనలు చేశారు. అయితే ఇటువంటి పరిస్థితుల్లో తాజాగా ఓ పరిణామం జరిగింది. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం పలు విభాగాలను ప్రైవేటు పరం చేసేందుకు టెండర్లు జారీచేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగుల్లో టెన్షన్ మొదలైంది. ప్రైవేటీకరణలో భాగంగానే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు మొదలయ్యాయి. కార్మికులు,ఉద్యోగులు ఆందోళన బాట పడుతున్న నేపథ్యంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేయడంపై విస్మయం వ్యక్తం అవుతోంది. కచ్చితంగా కేంద్ర ప్రభుత్వం అనుకున్నది సాధించి తీరుతుందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ అనేది ఇప్పటిది కాదు. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ చేసి తీరుతామని కేంద్రం పలుమార్లు స్పష్టం చేసింది. అదే సమయంలో వివరణ కూడా ఇచ్చింది. ఒకవైపు ప్రైవేటీకరణకు సంబంధించి ప్రకటనలు వచ్చాయి. మరోవైపు కేంద్ర మంత్రులు నేరుగా వచ్చి స్టీల్ ప్లాంట్ విషయంలో భరోసా ఇచ్చే ప్రయత్నాలు చేశారు. ప్లాంట్ ఉత్పత్తులకు సంబంధించి ఆర్థిక ప్యాకేజీ పదకొండు వేల కోట్ల రూపాయలను అందించింది కేంద్రం. దీంతో ప్రైవేటీకరణ అనేది నిలిచిపోయిందని అంతా భావిస్తున్న తరుణంలో ఆజాగా వెలువడిన ఒక నోటిఫికేషన్ సరికొత్త సమస్యను తెరమీదకు తెచ్చింది. అంచలంచెలుగా.. దశలవారీగా ప్లాంట్ ను ప్రైవేటు పరం దిశగా అడుగులు పడుతున్నట్లు స్పష్టమవుతోంది. కర్మాగారాన్ని రక్షిస్తామని యాజమాన్యం ఒక వైపు ప్రకటనలు చేస్తూనే ఉన్నా.. మరోవైపు దశలవారీగా విభాగాలను ప్రైవేటీకరించేందుకు సిద్ధపడుతుండడం మాత్రం ఆందోళన కలిగిస్తోంది.స్టీల్ ప్లాంట్ లో చాలా రకాల విభాగాలు ఉంటాయి. అందులో ప్రస్తుతం 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ఉక్కు యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసింది. దీనిపై ఉద్యోగులతో పాటు కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. యాళ్ల తరబడి నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తూ వచ్చారు. అయినా సరే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. ఒక పద్ధతి ప్రకారం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించేందుకు అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటివరకు కొన్ని విభాగాలను ప్రైవేటీకరించేందుకు వరుసగా నోటిఫికేషన్లు జారీచేసింది యాజమాన్యం. తాజాగా ఒకేసారి 34 విభాగాలను ప్రైవేటీకరించేందుకు ప్రకటన విడుదల చేసింది. దీంతో కార్మికులతో పాటు ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఒకవైపు ప్లాంట్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెబుతోంది. ఇప్పుడు ఒక్కో విభాగాన్ని ప్రైవేటుపరం చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది.వాస్తవానికి ఎట్టి పరిస్థితుల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని కూటమి నేతలు హామీ ఇచ్చారు. కేంద్రంలో ఇప్పుడు తెలుగుదేశం పార్టీ కీలక భాగస్వామి. ఆపై పవన్ కళ్యాణ్ సైతం గుర్తింపు కలిగిన నాయకుడిగా ఉన్నారు.

ఆయన సైతం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరిస్తే ఊరుకోమని హెచ్చరించారు కూడా. ప్లాంటు భవితవ్యం పై చాలా రకాలుగా హామీలు ఇచ్చారు. మరింత కష్టపడి ప్లాంట్ ఉత్పత్తిని కూడా పెంచాలని సూచించారు. దీంతో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు ఉద్యోగులతో పాటు కార్మికులు. ఇలా చేస్తున్న క్రమంలో ఒక్కో విభాగాన్ని ప్రైవేట్ పరం చేయడం మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. ఒకవేళ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగితే కూటమి నేతలపై సైతం ఒత్తిడి పెరగడం ఖాయం.

# భారీగా తగ్గనున్న మెడికల్ కేర్ ప్రొడక్ట్స్

ముంబై: ప్రధాని నరేంద్రమోదీ.. భారత ప్రజలకు ఒక హామీ ఇచ్చారు. దీపావళికి డబుల్ ధామాకా ఇస్తామని ప్రకటించారు. జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) విధానంలో కీలక సంస్కరణలను ఈ దీపావళి నాటికి అమలు చేస్తామని తెలిపారు. ఈ సంస్కరణలు సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులు, మధ్య మరియు చిన్న తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈలకు) ఊరట కలిగించనున్నాయి. ఈ మార్పుల ద్వారా రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గనున్నాయని, ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చే విధంగా జీఎస్టీ వ్యవస్థ సరళీకరణ జరుగుతుందని మోదీ సూచించారు.ప్రధానమంత్రి మోదీ ప్రకటన ప్రకారం, జీఎస్టీ విధానంలో "తదుపరి తరం సంస్కరణలు" (జీఎస్టీ 2.0) ఈ దీపావళి నాటికి అమలులోకి వస్తాయి. ప్రస్తుత జీఎస్టీ నిర్మాణంలో ఐదు పన్ను స్లాబ్‌లు (0%5%,12%,18%, 28%), విలాసవంతమైన, హానికర వస్తువులపై అదనపు సెస్ ఉన్నాయి. సంస్కరణలతో స్లాబ్‌లు సరళీకరించనున్నారు. దీంతో ప్రస్తుత 12% స్లాబ్‌ను రద్దు చేసి, ఈ స్లాబ్‌లోని వస్తువులను 5% లేదా 18% స్లాబ్‌లకు బదిలీ చేయాలనే ప్రతిపాదన ఉంది. దీనివల్ల జీఎస్టీ నిర్మాణం సరళమవుతుంది. రోజువారీ వినియోగ వస్తువులు, గృహోపకరణాలు, ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ రేట్లను తగ్గనున్నాయి. 28% స్లాబ్‌లోని వస్తువులలో 90% వస్తువులు 18% స్లాబ్‌కు, 12% స్లాబ్‌లోని 99% వస్తువులు 5% స్లాబ్‌కు మారే అవకాశం ఉంది. విలాసవంతమైన మరియు హానికర వస్తువులపై విధించే కంపెన్సేషన్ సెస్‌ను 40% ఏకరీతి రేటుగా మార్చాలని ప్రతిపాదన. ఇది ప్రస్తుత సెస్ రేట్లను (1% నుంచి 290% వరకు) సరళీకరిస్తుంది. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సమస్యలను పరిష్కరించడానికి ఇన్‌వర్టెడ్ డ్యూటీ నిర్మాణాన్ని సరిచేయడం, రిఫండ్ ప్రక్రియలను సరళీకరించడం లక్ష్యంగా ఉంది.ప్రధానమంత్రి మోదీ స్పష్టమైన వస్తువుల జాబితాను పేర్కొనకపోయినప్పటికీ, నిపుణుల అంచనాల ప్రకారం.. కొన్ని రోజువారీ వినియోగ వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండీషనర్లు, ఇతర గృహ వినియోగ ఉత్పత్తులపై 28% నుంచి 18%కి జీఎస్టీ తగ్గవచ్చు. ఫ్రూట్ జ్యూస్‌లు, బటర్, చీజ్, కండెన్స్‌డ్ మిల్క్, డ్రై ఫ్రూట్స్, సాసేజ్‌ల వంటి ఉత్పత్తులు 12% లేదా 28% నుంచి 5% లేదా 18% స్లాబ్‌కు మారవచ్చు. మెడికల్ గ్రేడ్ ఆక్సిజన్, గాజ్, బ్యాండేజ్‌లు, డయాగ్నస్టిక్ కిట్‌ల వంటి ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గే అవకాశం ఉంది. ఆరోగ్య, జీవన బీమా ప్రీమియంలపై ప్రస్తుత 18% జీఎస్టీని 12% లేదా 5%కి తగ్గించాలని చర్చలు జరుగుతున్నాయి, దీనివల్ల బీమా సేవలు మరింత అందుబాటులోకి వస్తాయి. 10 రూపాయల లోపు ధర ఉన్న ఎఫ్ఎంసీజీ ఉత్పత్తులు (షాంపూ, సబ్బు వంటి చిన్న సాచెట్‌లు) 5% స్లాబ్‌లోకి వచ్చే అవకాశం ఉంది.జీఎస్టీ సంస్కరణలు ఆర్థిక వృద్ధి, సామాన్య ప్రజల జీవన నాణ్యతపై గణనీయమైన ప్రభావం చూపనున్నాయి. ధరల తగ్గింపు వల్ల వినియోగం పెరిగి, ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిస్తుంది. లాఫర్ కర్వ్ సిద్ధాంతం ప్రకారం, తగ్గిన పన్ను రేట్లు ఎక్కువ మందిని జీఎస్టీ వ్యవస్థలోకి తీసుకొస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు సరళీకృత పన్ను విధానం, తగ్గిన రేట్లు వ్యాపార వ్యయాలను తగ్గిస్తాయి, దీనివల్ల ఈ రంగం బలోపేతమవుతుంది. అయితే పన్ను రేట్ల తగ్గింపు వల్ల ప్రభుత్వ ఆదాయంలో సుమారు 0.15% జీడీపీ నష్టం (500 బిలియన్ రూపాయలు) జరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, దీర్ఘకాలంలో వినియోగం, పన్ను వసూళ్ల పెరుగుదల ఈ నష్టాన్ని భర్తీ చేస్తుందని భావిస్తున్నారు.ఈ సంస్కరణలు దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. రెండు స్లాబ్‌ల విధానం ద్వారా వ్యాపారాలకు నియమ నిబంధనలు సరళమవుతాయి, పన్ను వివాదాలు తగ్గుతాయి. రోజువారీ వస్తువుల ధరల తగ్గింపు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. సెస్ రద్దు, రేట్ల సరళీకరణ ద్వారా దీర్ఘకాలిక ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది.

# బ్రిటిషోల్లను హడలెత్తించిన విప్లవవీరుడు రాజ్ గురు

బ్రిటిషోల్లను హడలెత్తించిన విప్లవవీరుడు కామ్రేడ్ శివరాం రాజ్ గురు.. ఆయన మహారాష్ట్ర పూణే దగ్గరలోని కేడు గ్రామంలో పార్వతి దేవి హరి నారాయణ రాజు గురు దంపతులకు 1908 బ్రాహ్మణ కుటుంబం లో జన్మించిన విప్లవ కిశోరం. కామ్రేడ్ శివ రామ్ రాజగురు చిన్నప్ప టి నుంచే జాతీయ భావాలతో పెరిగారు. రాజ్ గురు స్వాతంత్ర పోరాటం వైపు పయనించాడు. 1928 ఫిబ్రవరిలో భారతదేశ పర్యటనకు వచ్చినటువంటి సైమన్ కమిషన్ గోబ్యాక్ అంటూ జరిగిన పోరాటానికి నాయకత్వం వహించిన లాలాలజపతిరాయ్ పోలీసులు లాఠీఛార్జి కిరాతకంగా హత్య చేశారు. సైమన్ కమిషన్ లో ఒక భారతదేశ సభ్యులు కూడా లేకపోవడం భారతీయుల్లో మరింతగా ఆవేశం వచ్చింది. లాలాలజపతిరాయ్ మృతిపట్ల భారతదేశంలో యువత లో తీవ్రమైన వ్యతిరేకత రావడం బ్రిటిష్ పాలనను ఎలాగైనా తరిమికొట్టాలని లక్ష్యంతో సాగారు. చంద్రశేఖర్ ఆజాద్ నాయకత్వంలో హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ ఆర్మీ సంస్థ ఆధ్వర్యంలో దేశంలోనే యువతలో చైతన్యం చేస్తూ భారత స్వాతంత్ర పోరాటంలో యువతను భాగస్వామ్యం చేయడం కోసం కీలకమైన కృషి చేయడం జరిగింది. సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని లక్ష్యంతో జరుగుతున్న పోరాటంలో హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ ఆర్మీ కీలక పాత్ర పోషిస్తున్న తరుణంలో రాజ్ గురు కూడా సభ్యులుగా చేరారు. లాలాలజపతిరాయ్ లాఠీఛార్జ్ చేసిన అధికారిని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో భగత్ సింగ్, రాజ్ గురు ఇతరులు కలిసి పోలీస్ స్టేషన్ నుంచి బయటకు వస్తున్నటువంటి జాన్ సాండర్స్ అనే బ్రిటిష్ అధికారి ని కాల్చి చంపడం జరిగింది. కొద్దికాలం పాటు అజ్ఞాత వాసం లో ఉంటూ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించేందుకు దేశవ్యాప్తంగా హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ ఆర్మీ పనిచేసింది. ఢిల్లీలో జరిగిన అసెంబ్లీలో బాంబు వేసి భగత్ సింగ్ స్వచ్ఛందంగా లొంగిపోవడంతో వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించా రు. కొద్దికాలం తరువాత ఈ కేసులో ప్రమేయం ఉందని అనుమా నించిన పోలీసులు అధికారులు రాజ్ గురును కూడా అరెస్ట్ చేయడం జరిగింది. సాండర్స్ హత్య కేసులో భగత్ సింగ్, సుఖదేవ్, రాజగురు ఉరి తీయాలని తీర్పు ఇవ్వడం జరిగింది. 1931 మార్చి 23 వ తేదీన లాహోర్ జైల్లో విప్లవ కిశోరాలను ఉరి తీయడం జరిగింది.ఇంక్విలాబ్ జిందాబాద్ బ్రిటిష్ వలస పాలన మాకొద్దు అంటూ స్వాతంత్ర్యమే మా జన్మహక్కని నినాదాలు చేస్తూ వీర మరణం పొందారు. ఉరితీసిన నాటికి భగత్ సింగ్,సుఖదేవ్ ల వయస్సు 23 సంవత్సరాలు అయితే రాజుగురు వయస్సు 22 సంవత్సరాలే దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం వీర మరణం పొందిన వంటి వీరుల త్యాగాలు మరువలేనివి.



# టవర్ లేకుండానే 'సిగల్స్'

## షార్‌లో బాహుబలి రాకెట్ అక్టోబర్‌లో ప్రయోగం

**తిరుపతి,తెలంగాణ దిశ :**సెల్ టవర్స్ లేకుండానే ఇంటర్నెట్ సిగల్స్ స్మార్ట్ ఫోన్లు పనిచేయనున్నాయి. అమెరికాలో తయారైన ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సిద్ధమవుతోంది. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట శ్రీహరికోటలోని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో తిరుపతి జిల్లా సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ రెండో లాంచ్ ప్యాడ్ నుండి అక్టోబర్ రెండో వారంలో మరో భారీ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఇస్రో శాస్త్రవేత్తలతో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన సిఎంఎస్ 02 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని ఎల్‌విఎం-3ఎం మార్క్-5 రాకెట్ ద్వారా ఈ సిఎంఎస్ - 02 ఉపగ్రహాన్ని నింగిలోకి పంపేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధం అవుతున్నారు. ఎల్‌విఎం - 3ఎం మార్క్-5ను వచ్చేనెల రెండో వారంలో ప్రయోగించాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. దీనిలో భాగంగా 6,500 కిలోల బరువైన బ్లాక్-2 బ్లూ బర్డ్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. అమెరికాలోని టెక్సాస్‌కు చెందిన ఎఎస్‌టి స్పేస్ మొబైల్ ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. ఈ నెలాఖరులోగా ఉపగ్రహం భారత్‌కు చేరుకోనుంది.

ఇప్పటికే కమ్యూనికేషన్ రంగానికి సంబంధించి ఇస్రో శాస్త్రవేత్తలు శ్రీహరికోట నుండి ఎన్నో కమ్యూనికేషన్ ఉపగ్రహాలను నింగికి పంపి ఘన విజయం సాధించారు. సిఎంఎస్-02 ఉపగ్రహాన్ని అక్టోబర్ 19వ తేదీ లోపు ఇఎల్.వి.ఎం -03-ఎం 5 రాకెట్‌ను ప్రయోగించేందుకు ఈ రాకెట్ అనుసంధాన పనులను షార్‌లోని వెహికిల్ అసెంబ్లింగ్ భవనంలో ముమ్మరంగా చేశారు.

# డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా?

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాదించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న విక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదన లు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాఆలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించ లేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడం లేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్య లూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలుసృష్టిస్తా మని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటా యింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట,గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్‌లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్, నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడం లేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వంఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్‌లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్‌టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్‌కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు.తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

# మందార పువ్వుల టీని రోజూ తాగితే ఇన్ని లాభాలు ఉన్నాయా..?



మందార పువ్వులను చాలా మంది దేవుడి పూజ కోసం వినియోగిస్తారు. లేదా ఆ పువ్వులతో ఇంట్లో అలంకరణలు చేస్తారు. అయితే ఆయుర్వేద పరంగా మందార పువ్వులతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ పువ్వుల్లో ఉండే పోషకాలు మనకు కలిగే పలు వ్యాధులను నయం చేస్తాయని అంటున్నారు. మందార పువ్వుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రోగాలను తగ్గిస్తాయి. మందార పువ్వుల టీ పొడి మనకు మార్కెట్‌లో లభిస్తుంది. దీంతో టీ తయారు చేసుకుని తాగితే అనేక లాభాలు ఉంటాయి. ఈ పువ్వుల టీలో ఆంథో సయనిన్స్, పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి రక్త నాళాలను వెడల్పుగా చేస్తాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

**గుండె ఆరోగ్యానికి..:** మందార పువ్వుల టీని రోజూ సేవిస్తుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది. దీంతోపాటు గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఈ పువ్వుల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్, విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. అందువల్ల ఈ పువ్వులతో తయారు చేసిన టీ ని సేవిస్తుంటే శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడు తుంది. శరీరంలోని వాపులు తగ్గుతాయి. తీవ్రమైన, ప్రాణాంతకమైన వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పువ్వుల్లో ఉండే సమ్మేళనాలు మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

**లివర్ పనితీరుకు..:** మందార పువ్వులు లివర్ ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ పువ్వుల టీని సేవిస్తుంటే లివర్‌లో ఉండే కొవ్వు కరుగుతుంది. లివర్‌లోని టాక్సిన్లు బయటకు వెళ్లిపోతాయి. ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఆ వ్యాధి నుంచి త్వరగా కోలుకుంటారు. లివర్ డ్యామేజ్ అవకుండా ఉంటుంది. అధిక బరువును తగ్గించేందుకు కూడా ఈ టీ ఎంతో మేలు చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు మందార పువ్వుల టీని రోజూ తాగుతుండాలి. దీని వల్ల శరీరంలో కొవ్వు చేరకుండా ఉంటుంది.ఫలితంగా బరువు తగ్గుతారు. ఈ టీలో డైయురెటిక్ గుణాలుఉంటాయి. అందువల్ల శరీరంలోఅధికంగా ఉండేనీరు బయటకు పోతుంది. దీంతోబరువు తగ్గుతారు. అలాగే షుగర్ లెవల్స్ సైతం నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారు ఈ టీని రోజూ తాగుతుంటే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**రోగ నిరోధక శక్తికి..:** మందార పువ్వుల టీలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. తెల్ల రక్త కణాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. రోగాలు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు అయిన దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. మందార పువ్వుల్లో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఇంకా విటమిన్ సి శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి చర్మ కణాలను రక్షిస్తాయి. చర్మం సాగే గుణాన్ని పొందుతుంది. దీంతో చర్మ కాంతి పెరిగి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ పువ్వుల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు చర్మంపై ఉండే వాపులను తగ్గిస్తాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా మందార పువ్వుల టీని రోజూ తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## ప్రతిరోజూ 7వేల అడుగులు నడిస్తే

# ఎన్ని ప్రయోజనాలో తెలుసా?

### అధ్యయనంలో కీలక విషయాలు వెలుగులోకి..!



నడక ఆరోగ్యానికి చాలా మంచిదనే విషయం అందరికీ తెలుసు. నడకతో అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. గుండె ఆరోగ్యం మెరుగుపడడం, బరువు తగ్గడం, మానసిక ఆరోగ్యం మెరుగవుతుంది. తాజాగా ఓ అధ్యయనం ప్రకారం.. ప్రతిరోజూ 7వేల అడుగులు వేయడం వల్ల క్యాన్సర్, డయాబెటిస్, డిప్రెషన్, డిమెన్షియా తదితర తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చని వెల్లడైంది. ఈ అధ్యయనం ప్రచురితమైంది. ప్రపంచవ్యాప్తంగా 1,60,000 మందికిపైగా చేసిన 57 పరిశోధనలను విశ్లేషించిన అనంతరం ఈ అధ్యయనం ఫలితాలను ప్రచురించారు.

**ఆరోగ్య ప్రయాజనాలు ఇవే..:** ఈ అధ్యయనం ప్రకారం రోజుకు కనీసం 7వేల అడుగులు నడిస్తే గుండెజబ్బులు తగ్గే అవకాశం 25తం ఉంటుంది. క్యాన్సర్ ప్రమాదం 6శాతం, టైప్-2 డయాబెటిస్ 14శాతం తగ్గుతుందని పేర్కొంది. డిమెన్షియా ప్రమాదం 38 శాతం, డిప్రెషన్ 22శాతం, కాలుజారిపడే ఘటనలు 28శాతం తగ్గుతుందని.. అంతేకాకుండా మరణం సంభవించే అవకాశాన్ని దాదాపు 50శాతం వరకు తగ్గించవచ్చని అధ్యయనం తెలిపింది. అయితే, ప్రస్తుతం రోజుకు 10వేల అడుగులు సాధారణంగా లక్ష్యమని.. అయితే, తక్కువ శారీకశ్రమ చేసే వారికి ఇది సాధ్యం కాకపోవచ్చు. అయితే, 7వేల అడుగులు మాత్రం ప్రతి ఒక్కరికీ నడవగలరని పరిశోధకులు పేర్కొంటున్నారు.

**పరిశోధకులు ఏమన్నారంటే..?:** ఆస్ట్రేలియాలోని సిడ్నీ విశ్వవిద్యాలయం %జష్ఘుతీశ్రీవం ౢావతీఎఱఅం జవత్‌వతీ%కి చెందిన ప్రొఫెసర్ డింగ్ డింగ్ మాట్లాడుతూ 10వేల అడుగులు నడవడం చురుగ్గా ఉన్న వ్యక్తులకు సరిపోతుందని.. కానీ, రోజుకు 7వేల అడుగులు నడవడం కూడా ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందన్నారు. ఇది సాధారణ వ్యక్తులకు కూడా సాధ్యమన లక్ష్యమని చెప్పారు. కేవలం 2వేల అడుగులు నడిచే వారి కంటే 4వేల అడుగులు నడిచే వారిలో మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు కనిపించాయన్నారు. కొన్ని సందర్భాల్లో.. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలున్న వారిలో 7వేల అడుగులకు మించి నడవడం వల్ల మేలు కలుగుతుందన్నారు. అయితే ఎక్కువ శాతం సమస్యలున్న వారిలో 7వేల అడుగులు నవడం ద్వారా మంచి ప్రయోజనాలు ఉన్నట్లు అధ్యయనంలో వెల్లడైందని తెలిపారు.

**పరిమితులపై పరిశోధకులు స్పందన..:** ఈ అధ్యయనంలో కొన్ని పరిమితులను సైతం పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా క్యాన్సర్, డిమెన్షియా వంటి అంశాల్లో వయసు ఆధారంగా విశ్లేషణలు తక్కువగా ఉండడం వల్ల కొంత ప్రభావం చూపిందని తెలిపారు. ఇప్పటికీ, రోజువారీ అడుగులను లెక్కించడం అనేది శారీరక వ్యాయామాన్ని కొలిచే సులభమైన మార్గమని పరిశోధకులు పేర్కొన్నారు. ఈ ఫలితాలు భవిష్యత్తులో ప్రజారోగ్య మార్గదర్శకాలను రూపొందించడంలో కీలకంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. నడకను ప్రోత్సహించేలా సాధ్యమైన, సమర్థవంతమైన పరిష్కారంగా ఈ అధ్యయనం నిలుస్తుందని పేర్కొంటున్నారు.

# ఈ సీజన్‌లో బొప్పాయి ఆకుల రసాన్ని రోజూ తాగాల్సిందే.. ఎందుకంటే..?



వర్షాకాలంలో మనకు అనేక వ్యాధులు వస్తుంటాయి. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులతోపాటు దోమల ద్వారా, కలుషిత ఆహారం, నీరు ద్వారా జ్వరాలు వస్తుంటాయి. ముఖ్యంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడుతుంటారు. సాధారణంగా రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటే ఈ వ్యాధులు మనల్ని ఏమీ చేయలేవు. కానీ రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఈ వ్యాధులకు చెందిన లక్షణాలు త్వరగా కనిపిస్తాయి. అలాగే ఈ రోగాల బారి నుంచి బయట పడేందుకు సమయం కూడా ఎక్కువగా పడుతుంది. కనుక ఈ సీజన్‌లో రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాలను తీసుకోవాలి.


అలాంటి ఆహారాల్లో బొప్పాయి ఆకులు కూడా ఒకటి. బొప్పాయి ఆకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. మనకు కలిగే అనేక వ్యాధులను తగ్గించడంలో బొప్పాయి ఆకులు అద్భుతంగా పనిచేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. బొప్పాయి ఆకుల రసాన్ని 5 నుంచి 10 ఎంఎల్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ నీటిలో కలిపి రోజూ ఉదయం, సాయంత్రం భోజనం చేసిన తరువాత తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.

ప్లేట్‌లెట్ల సంఖ్య పెరిగేందుకు..: విష జ్వరాల బారిన పడిన వారిలో సాధారణంగా ప్లేట్‌లెట్ కౌంట్ పడిపోతుంది. డెంగీ వంటి వ్యాధులు వస్తే ప్లేట్‌లెట్లు ఇంకా ఎక్కువగా వేగంగా నశిస్తాయి. కనుక ప్లేట్‌లెట్లను పెంచేందుకు వైద్యులు మందులను ఇస్తారు. వాటితోపాటు బొప్పాయి ఆకుల రసాన్ని సేవించాల్సి ఉంటుంది. దీంతో ప్లేటె లెట్లు త్వరగా పెరుగుతాయి. జ్వరంలేదా వ్యాధి నుంచిత్వరగా కోలుకుంటారు. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం బొప్పాయి ఆకుల రసాన్ని సేవిస్తుంటే ప్లేట్‌లెట్లు పెరగడంతోపాటు డెంగీ నుంచి త్వరగా కోలుకోవచ్చని తేలింది. కనుక బొప్పాయి ఆకుల రసాన్ని సేవించాలి. ఈ రసాన్ని తాగితే జీర్ణ శక్తి సైతం పెరుగుతుంది. ఈ ఆకుల్లో పపైన్, కైమోపపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తాయి. దీంతో అజీర్తి తగ్గుతుంది. అలాగే ఇతర జీర్ణ సమస్యలు అయిన కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్దకం నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

గుండె ఆరోగ్యానికి..: బొప్పాయి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. విటమిన్ సి కూడా సమృద్ధిగానే ఉంటుంది. ఇది కూడా యాంటీ ఆక్సిడెంట్ మాదిరిగానే పనిచేస్తుంది. ఈఆకుల్లో ఉండే విటమిన్ ఇ, బీటా కెరోటిన్, ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులు తగ్గిపోతాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. బొప్పాయి ఆకుల్లో ఉండే సమ్మేళనాలు క్లోమ గ్రంథిలోని కణాలను ఉత్తేజం చేస్తాయి. దీంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. శరీరం ఇన్సులిన్‌ను కూడా సరిగ్గా గ్రహించేలా చేస్తుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. షుగర్ ఉన్నవారికి బొప్పాయి ఆకులు ఎంతగానో మేలు చేస్తాయి. రోజూ ఈ ఆకుల రసాన్ని తాగుతుంటే షుగర్‌ను నియంత్రణలో ఉంచుకోవచ్చు.

లివర్ సమస్యలు ఉంటే..: బొప్పాయి ఆకుల రసంలో అధికంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో లివర్ కణాలు సురక్షితంగా ఉంటాయి. లివర్‌లో ఉండే వ్యర్థాలు బయటకు పోయి లివర్ క్లీన్ అవుతుంది. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. లివర్‌లోని కొవ్వును కరిగించుకోవచ్చు. బొప్పాయి ఆకుల్లో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. ఈ ఆకుల రసాన్ని సేవిస్తుంటే క్యాన్సర్ కణాల పెరుగుదల ఆగిపోతుంది. దీంతో ప్రోస్టేట్, బ్రెస్ట్, పెద్ద పేగు క్యాన్సర్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ ఆకుల రసాన్ని తాగితే చర్మానికి సైతం ఎంతో మేలు జరుగుతుంది. చర్మ కాంతి పెరుగుతుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. బొప్పాయి ఆకుల రసం మంచిదే అయినప్పటికీ కొందరికి ఈ రసంపడదు. వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఆయుర్వేద వైద్యుల పర్యవేక్షణలో దీన్ని వాడుకోవాల్సి ఉంటుంది.

# పోషకాహారమే తీసుకుంటున్నారా..!



పోషకాహారం అంటే శరీరానికి అవసరమైన పోషకాలను అందించే ఆహార పదార్థాల కలయిక. ఇది జీవనానికి అవసరమైన శక్తి, పెరుగుదల ఆరోగ్యానికి మద్దతును అందిస్తుంది. పోషకాహారం ద్వారా మనం తీసుకునే ఆహారం ద్వారా శరీరానికి అవసరమైన శక్తి లభిస్తుంది. ముఖ్యంగా పిల్లల పెరుగుదలకు పోషకాహారం చాలా అవసరం. పోషకాహారం లోపం ఉంటే వివిధ రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనియేయటానికి పోషకాలు అవసరం. మాంసకృత్తులు, పిండిపదార్థాలు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు వంటివి ఆరోగ్యానికి బాగా దోహదపడతాయి. అందుకే శృతిమించిన స్థాయిలో కేలరీలు లేదా ఒకే తరహా పోషకాన్ని అతిగా తీసుకోకుండా, వైవిధ్యభరితమైన ఆహారాన్ని తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. రోజు మొత్తంలో ఎంత బిజీగా ఉన్నా ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం కోసం ఎంతోకొంత సమయాన్ని కేటాయించాల్సిందే. ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. అనారోగ్యం భారినపడకుండా ఉండాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి. శరీరానికి తగినంత విశ్రాంతి ఉండాలి. ఒత్తిడి లేని జీవితాన్ని గడపాలి. ఏదీ అతిగా చేయకూడదు. తినకూడదు. తాగకూడదు. మనలో చాలామంది ఆకలి వేసినప్పుడు కడుపు నింపుకోవటానికి ఏది అందుబాటులో ఉంటే అది తినేస్తుంటాం. ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండేందుకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కొన్ని రకాల ఆహారాలను ప్రతిరోజూ తీసుకోవాలి. అలా చేస్తే ఆరోగ్యంగా ఉంటాం. ఆరోగ్యంగా ఉంటేనే మంచి నిద్ర పడుతుంది. అవసరమైన నిద్ర, సరైన ఆహారం ఇవే ఎక్కువ కాలం జీవించేలా చేస్తాయి. పోషకాహారం ఎందులో ఉందో తెలుసుకోవటం ఉత్తమం. కొన్ని రకాల ఆహారాల్లో ఎక్కువ పోషకాలుంటాయి. మరికొన్నింటిలో తక్కువగా ఉంటాయి. శరీరంలోని అవయవాలు, వ్యవస్థలు సరిగ్గా పనిచేయటానికి పోషకాలు అవసరం. పోషకాహారంలో ఉండే ముఖ్యమైన పోషకాలు అనేక రూపాల్లో దొరుకుతాయి.

కేలరీలు మించకుండా చూడాలిశరీరానికి శక్తి నిచ్చే ఆహారాన్ని తీసుకోవటం మేలు. మోతాదుకు మించి తీసుకోకూడదు. అంటే సరిపడా కేలరీలు ఉన్న ఆహారాన్నే తీసుకోవాలి. ఎన్ని కేలరీలు అవసరమనేది తెలుసుకుని తీసుకోవటం మంచిది. ఎందుకంటే బరువు తక్కువగా ఉన్న వారు ఎక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎక్కువ బరువు ఉన్న వారు తక్కువ కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ప్రస్తుత జీవన విధానంలో సాధారణ బరువు ఉండే వారికి ప్రతిరోజు 1600 నుంచి 1800 కేలరీలు ఉండే ఆహారం అవసరం అవుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అనునిత్యం తాజాపండ్లతోపాటు డ్రైఫ్రూట్స్, పెరుగు పదార్థాలను తీసుకుంటే శరీరానికి ఫైబర్, ప్రొటీన్లతోపాటు మంచి కేలరీలు అందుతాయని సూచిస్తున్నారు.

జంక్‌ఫుడ్ వద్దే వద్దు: శరీరంలో కేలరీల శాతం ఎక్కువగా ఉంటే వాటిని తగ్గించుకునేలా ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలి. ఇలాంటి వారు పంచదార, స్వీట్లు, ఫ్రైఫుడ్, కూల్‌డ్రింకులు, కేకులు, ఐస్‌క్రీములు, పిజ్జాలు, బర్గర్లు, ఆల్కాహాల్ వంటివి తీసుకోకూడదు. చిన్న పిల్లలకు పాలిచ్చే తల్లులు, గర్భవతులకు పోషకాలు అధికంగా అవసరం. అందువల్ల వారి ఆహారంలో ఎక్కువ కేలరీలు ఉండేలా చూడాలి. వారు పాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ ఎక్కువగా తీసుకోవాలి. మధుమేహం ఉన్న వారికి సరిపడా కేలరీలు ఉన్న ఆహారమే ఇవ్వాలి. టీబీ ఉన్న వారు అత్యధిక కేలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. ఎవ్వరికి వారు తాము చేసే పనిని బట్టి కూడా కేలరీల అవసరం మారుతూ ఉంటుంది. ఎక్కువగా పనిచేసే వారు ప్రతిరోజూ 2200 కేలరీల ఆహారాన్ని తీసుకోవచ్చు.

సమపాళ్లల్లో అందుతున్నాయా?: ప్రతిఒక్కరూ తమ శరీరానికి సరిపడా శక్తి కావాలంటే తినే భోజనంలో పిండి పదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలు, నీరు సముపాళ్లలో ఉండేలా చూసుకోవాలి. అతిగా వద్దు. ఏదైనా సరిపడా తీసుకోవటం ఉత్తమం. రోజూ తినే అన్నం, చపాతీలను ఏదో ఒక పప్పుతో కలిపి తీసుకుంటే మంచిది. పిండి పదార్థాలకు ప్రొటీన్‌ను జతచేసినట్లే అవుతుంది.

మాంసాహారమూ మంచిదే: శరీరానికి కావాల్సిన కేలరీలు మాంసాహారంలో అధిక మొత్తంలో ఉంటాయి. వీటిలో ఎక్కువగా ఉండే కొవ్వులు శరీరంలోకి చేరతాయి. ఇలా కొవ్వు శరీరంలోకి పేరుకుపోవటం అంత మంచిదికాదు. అందువల్ల వారానికి ఒకసారో%ూ%లేదా రెండుసార్లో తినాలి. శరీరానికి కావాల్సిన ప్రొటీన్లు, ఎ,డి, ఇ విటమిన్లు, కొవ్వులు ఉండే కోడిగుడ్లను ఆహారంలో భాగంగా చేసుకోవటం మేలు. బ్రెడ్ కూడా అదనపు బలం కోసం తోడ్పడుతుంది. ఎప్పుడో జ్వరం వచ్చినప్పుడే కాకుండా దీన్ని రోజూ ఆహారంలో చేసుకోవటం కూడా మంచిదే. ప్రతి బ్రెడ్ స్లైస్‌లో 69 కేలరీలు ఉంటాయి. మొలకెత్తే గింజలతోనూ మేలు: తాజా పండ్లతోపాటుగా మొలకెత్తిన గిరజలు తిన్నా శరీరానికి అదనపు శక్తి చేకూరుతుంది. శాకాహారం తినేవారిలో బీ12 లోపం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల వారు ఉసిరి, క్యారెట్, ఖర్జూరం వంటి డ్రైఫ్రూట్స్‌ను తీసుకుంటే రకరకాల పోషకాలు శరీరానికి లభిస్తాయి.



వాల్‌నట్స్ మంచివే: ప్రతిరోజూ సాయంత్రం పూట ఏదో ఒక పండును తినటం ఎంతైనా మంచిదే. ఆకలి తీరకపోతే చిప్స్, బిస్కెట్లు, కేకులు, మిర్చీ బజ్జీలు, ఉప్పు కలిపిన పదార్థాలు కొందరు తింటుంటారు. అయితే ఇలాంటి వాటికి బదులుగా బాదంపప్పు, పిస్తాపప్పు, జీడిపప్పు, వాల్‌నట్స్ లాంటివి తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇవే కాకుండా పెరుగుతో చేసిన పదార్థాలు, మజ్జిగ లాంటివి తీసుకుంటే శరీరానికి ప్రొటీన్లు, మంచి కొవ్వులు లభించి అదనపు శక్తిని ఇస్తాయి. యాపిల్ పండుతోపాటు మరికొన్ని వాల్‌నట్స్ వంటివి తీసుకుంటే ఆకలితోపాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

శక్తినందించే సీజనల్ ఫ్రూట్స్: ఆయా సీజన్లలో వచ్చే తాజాపండ్లు తినడం ఎంతోమేలు. ప్రస్తుతం మామిడి, నేరేడు, పనస వంటి పండ్లు విరివిగా లభిస్తున్నాయి. ప్రతిఒక్కరూ ఉదయమో,సాయంత్రమో ఏదో ఒక సమయంలో రోజులో ఒకటో రెండో పండ్లు తీసుకోవటం ఆరోగ్యపరంగా ఎంతో మేలు చేస్తుంది.

# పాల దిగుబడికి ఆవు మెదడులో ఇంప్లాంట్..

**రష్యాలో సంచలన ప్రయోగం**

**పాడి పరిశ్రమలో విప్లవాత్మక మార్పుల కోసం సరికొత్త అడుగు**



న్యూఢిల్లీ: పాడి పరిశ్రమలో పాల దిగుబడిని పెంచేందుకు రష్యాకు చెందిన 'నీరీ' అనే సాంకేతిక సంస్థ ప్రపంచంలోనే మొదటిసారిగా ఆవు మెదడులో న్యూరో ఇంప్లాంట్లను అమర్చింది. పాల ఉత్పత్తి పెంచేందుకు ఉన్న ఇతర పద్ధతులు ఫలించనప్పుడు, ఇలాంటి విప్లవాత్మక పరిష్కారం దిశగా అడుగులు వేయడం సంచలనం సృష్టిస్తోంది. 'నీరీ' గత నెలలో ఐదు ఆవులకు శస్త్రచికిత్సలు నిర్వహించి వాటి మెదడులో ఈ ప్రత్యేక పరికరాలను అమర్చింది. ఆవుల తల వెనుక ఒక స్టిమ్యులేటర్‌ను, మెదడు లోపలికి చొచ్చుకుపోయేలా కొన్ని ఎలక్ట్రోడ్లను అమర్చారు. ఆకలి, ఒత్తిడి, పునరుత్పత్తి వంటి వాటికి కారణమయ్యే మెదడులోని భాగాలను ఈ పరికరాల ద్వారా విద్యుత్తు ప్రేరణలతో ఉద్దీపన చేయవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆశ్చర్యకరంగా, ఈ ఆవులకు శస్త్రచికిత్స జరిగే సమయంలో స్పృహ ఉండటం గమనార్హం. అయినా అవి ఎటువంటి ప్రతికూల ప్రభావాలు లేకుండానే మళ్లీ పాల ఉత్పత్తి ప్రక్రియలోకి వచ్చేశాయి. అధికారిక డాటా ఇంకా విడుదల కానప్పటికీ, ఈ ఇంప్లాంట్ల వల్ల ఆవుల పాల దిగుబడి మెరుగుపడిందని 'నీరీ' పేర్కొంది. ఈ న్యూరో ఇంప్లాంట్ మెదడు ఉద్దీపన వంటి పూర్తిగా కొత్త విధానాలు, పాడి పరిశ్రమలో గణనీయమైన మార్పు తీసుకొస్తాయని భావిస్తున్నారు.

# ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న మటన్ వ్యాపారులు



**లక్షెట్టిపేట,తెలంగాణ దిశ :** పట్టణంలో కరీంనగర్ చౌరస్తా ఉత్కూర్‌లో లో విచ్చలవి డిగా మాంసం విక్రమాలు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నాయి. అధికారులు సైతం మామూలుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు న్నాయి. దీంతో వ్యాపారులు తీరు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందంగా మారింది. ఎలాంటి పరీక్షలు లేకుండానే మేకలు గొర్రెలను వాదించి వారే ప్రజలకు మాంసం అమ్ముతున్నారు. నిబంధనల ప్రకారం మేకలు గొర్రెలను వదించే ముందు పశు వైద్యాధికారి పరిశీలించాలి.అది ఆరోగ్యంగానే ఉందని ధ్రువీకరించిన తర్వాతే వ్యాపారి వాటిని వదించాలి. అలాగే కోసిన మాంసన్నీ పరిశీలించి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ ముద్ర వేస్తేనె వ్యాపారులు అమ్మకాలు జరపాలి. ఈ నిబంధనలు లక్షేటీపేటలో పాటించడం లేదు. వ్యాపారులే వదించుకోవడం ఆదివారం పండుగ రోజుల్లో మాంసం విక్రమాలు ఎక్కువగా సాగుతుంటాయి. రహదారుల పక్కన నిబంధనలు అతిక్రమించి మాంసం విక్రమాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. తూతూ మంత్రంగానే తనిఖీలు చేసి వదిలేస్తున్నారు. మళ్లీ మటన్ వ్యాపారులు నిబంధనలు పాటించడం లేదు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ఇకనైనా మటన్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# అర్థరహితం

వీటో అధికారంతో, కండబలంతో ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలకు ఆజ్యం పోస్తున్న అమెరికా, దాని అధ్యక్షుడు ట్రంప్.. యుద్ధాలను తానే ఆపానంటూ గొప్పలు చెప్పుకోవడం అర్థరహితం, అనుచితం. ఐక్యరాజ్య సమితి 80వ వార్షికోత్సవ సమావేశాలు వేదికగా.. ఏడు యుద్ధాలను ఆపానని చెప్పుకుంటూ.. ఈ అంతర్జాతీయ సంస్థ యుద్ధాలను ఆపడానికి ఏమి చేసిందంటూ హూంకరించారు. ప్రపంచ శాంతికి పెద్దదిక్కుగా ఉన్న ఐరాసను అన్ని విధాలా బలహీనపరుస్తూ.. అక్కడి తీర్మానాలకు పూచిక పుల్ల విలువ కూడా ఇవ్వకుండా చేస్తున్న పెద్దమనిషే ఈ వ్యాఖ్యలు చేయడం మరింత ఆందోళనకరం. నానాజాతి సమితి 26 ఏళ్లకే అంతర్థానం కాగా, ఆ స్థానంలో ఆవిర్భవించిందే ఐరాస. పూర్తిస్థాయిలో జవజీవాలు నింపుకుంటామంటూ 'యుఎన్ 80 ఇనీషియేటివ్' పేరుతో ఈ ఏడాది ఒక కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది. అది ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా.. అడ్డుకుంటున్నది సంపన్న దేశాలే. ప్రపంచ పెద్దనంటూ పెత్తనం చేస్తున్న అమెరికాసహా 118 దేశాలు తమ చందాలను పూర్తిగా చెల్లించకపోవడం, సకాలంలో అందజేయకపోవడం వల్ల గత ఏడేళ్లుగా తీవ్ర ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ ఏడాది మార్చి 11 నాటికి తమ వంతు మొత్తం సొమ్మును చెల్లించింది 193 సభ్య దేశాల్లో 75 దేశాలే! ట్రంప్ ఆపానంటూ గొప్పలు చెప్పుకున్న వాటిలో మొదటిది ఇండియా – పాక్ యుద్ధమే. దీనిని పాక్ అంగీకరిస్తుండగా, మన విదేశాంగ శాఖ అంగీకరించడం లేదు. విశ్వగురుగా చెప్పుకునే ప్రధాని మోడీ మౌనముద్ర పాటిస్తున్నారు. ఇక మిగిలిన వాటిలో ఇజ్రాయిల్ – ఇరాన్ యుద్ధం ఒకటి. గాజా నుంచి ఇరాన్‌కు యుద్ధాన్ని విస్తరించేందుకు ఇజ్రాయిల్‌ను అనుమతించింది, పూర్తిస్థాయి ఆయుధ, ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నదే అమెరికా. స్వయంగా ఇరాన్ అణు కేంద్రాలపై నేరుగా బాంబుల వర్షం కురిపించింది ట్రంప్ ఏలుబడిలోనే. ఈ అండదండలు చూసుకునే అమెరికా మిత్ర దేశం ఖతార్ రాజధాని దోహాపై సైతం ఇజ్రాయిల్ దాడికి తెగించి, యుద్ధాన్ని విస్తరించింది. నాటో తరహాలో అరబ్ దేశాలు కూటమిగా ఏర్పడాలనే ప్రయత్నాలకు బీజం వేసింది ఈ పరిణామమే. ఇక గాజాలో పాలస్తీనా పౌరులను ముఖ్యంగా చిన్నారులు, మహిళల ఊచకోతకు పాల్పడుతున్న ఇజ్రాయిల్‌పై ప్రపంచమంతా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నా అన్ని అండదండలు అందిస్తోంది అమెరికాసహా పాశ్చాత్యదేశాలే. ఇజ్రాయిల్, పాలస్తీనా ఉండాలన్న రెండు దేశాల వైఖరికి మద్దతిస్తున్న దేశాల సంఖ్య పెరుగుతున్నా.. వీటో చేస్తోంది అమెరికానే. ఇక ట్రంప్ ఆపినట్లు ప్రకటించిన యుద్ధాలన్నీ చిన్నచిన్న దేశాల మధ్య సరిహద్దు సమస్యలు, అంతర్గత సంక్షోభాలనే. ఒకవైపు నిధుల లేమితో సతమతమవుతున్న ఐరాసకు%అ% మరో వైపు వీటో అధికారాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా దాని శాంతి యత్నాలకు అడుగడుగునా సంకెళ్లు వేస్తున్నది అగ్రరాజ్యమే. ఇలా ఐరాసను కట్టిపడేసి డొల్ల సంస్థగా ఉందని, బలాన్ని ప్రదర్శించడం లేదని, నిర్వీర్యమైపోయిందని, ఉత్త మాటలతో సమస్యలు పరిష్కారమవుతాయా? లాంటి వ్యాఖ్యలు చేయడం.. దాని యుద్ధకాంక్షకు అన్ని సందర్భాల్లోనూ ఐరాస వంతపాడటం లేదని, వ్యతిరేకంగా తీర్మానాలు చేసేందుకు ప్రయత్నిస్తోందనే అక్కసే. ట్రంప్ ఇన్ని తీవ్ర విమర్శలు చేస్తున్నా.. శాంతి, సామరస్యాలే ప్రపంచ అభివృద్ధికి సోపానాలు అని ఐక్యరాజ్య సమితి జనరల్ సెక్రటరీ ప్రకటించడం ఆహ్వానించదగ్గ పరిణామం.

తప్పుడు ఆరోపణలు చేసి వెనిజులాను యుద్ధ నౌకలతో దిగ్బంధించడం, ఎయిర్ బేస్ ఇవ్వకపోతే యుద్ధం చేస్తానని ఆఫ్ఘనిస్థాన్‌ను హెచ్చరించడం, తన మిత్రదేశమైన డెన్మార్క్ గ్రీన్ లాండ్ ఇవ్వకపోతే యుద్ధం చేసైనా ఆక్రమిస్తానని ప్రకటించడం యుద్ధాలను ఆపడమా? అన్న ప్రశ్నకు బదులివ్వాల్సింది ట్రంపే. తైవాన్‌కు ఆయుధాలిస్తూ, ఇప్పుడు ఆఫ్ఘనిస్థాన్‌లో యుద్ధాన్ని రాజేయడం చైనాను సైతం యుద్ధంలోకి దింపడమే. అంతర్జాతీయ న్యాయాన్ని కాపాడటం కోసం ఏర్పాటుచేసిన ఐరాస సంస్థలే చట్టవిరుద్ధమని అమెరికా, ఇజ్రాయిల్ నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నాయి. ప్రపంచంలో సగానికిపైగా జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్న బ్రిక్స్ ప్లస్ కూటమి, షాంఘై సహకార సంస్థ లాంటివి మరింతగా బలపడటం అవసరం. సభ్యదేశాలన్నింటికీ సమానంగా అధికారాలు లేకపోవడం వల్లే అంతర్జాతీయ శాంతిని, భద్రతను పరిరక్షించడంలో ఐరాస విఫలమవుతుతోంది. ఐరాస, దాని అనుబంధ సంస్థలను తక్షణమే ప్రజాస్వామీకరించాలి. రష్యా నుంచి చమురు కొనుగోలు, సుంకాలు, వలసలు తదితర అంశాలపై ఐరాస వేదికగా మనదేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ట్రంప్ వ్యాఖ్యలు చేసిన తరువాతనైనా మనదేశ వైఖరిని పునరాలోచించుకోవడం అవసరం. ఐరాస ప్రజాస్వామికీకరణలో భాగస్వాములుగా మారాల్సిన బాధ్యత మన దేశానికి ఉంది.

# సీమ సమస్యలపై నాన్చివేత

## వెనకబాటుకు అందరూ బాధ్యులే

**కడప,తెలంగాణ దిశ :**సీమ ప్రజల కష్టాల కన్నీళ్లు ఈనాటివి కావు. పాలకవర్గాల దగా చరిత్రా ఇప్పటిది కాదు. నాటి పెద్ద మనుషుల ఒప్పందంలోని అంశాల అమలుతో మొదలుపెడితే, నిన్న మొన్నటి రాష్ట్ర విభజన ప్రహసనం వరకు సీమ జిల్లాలకు పాలకులు రిక్తహస్తాలనే చూపించారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రకటన కొంత ఊరటనిచ్చేదే అయినా..సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంది. అదే సీమ వెనకబాటును పారదోలుతుందని ఇక్కడి వారు అంటున్నారు. పలువురు నేతలు ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించినా, ముఖ్య మంత్రులను, కేంద్ర మంత్రులను అందించినా సీమ ముఖచిత్రం మారడంలేదు. రాష్ట్ర విభజన తరువాతైనా తమ కష్టాలు తీరుతాయని, నిధుల కేటాయింపులో ప్రాధాన్యత లభిస్తుందని భావించిన ప్రజానీకానికి తీవ్ర నిరాశనే మిగిల్చింది. గత ఐదేళ్ల జగన్ పాలనలోనూ ఎలాంటి పురోగతి కనిపించలేదు. రాయలసీమలో వెనకబాటు నిర్మూలనకు గత ఐదేళ్లలో తీసుకున్న చర్యలు శూన్యం. పాలకుల వైఖరి కారణంగా నిరసన గళాలు వినిపస్తున్నాయి. విభజన తరవాత కూడా సీమకు న్యాయం జరగడం లేదన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. రాష్ట్ర జనాభాలో 30 శాతం, విస్తీర్ణంలో 40 శాతం ఉన్న సీమపై నిరసనలు పెరుగుతున్నాయి. ప్రధానంగా సాగునీటి, పారిశ్రామిక రంగం పురోగమించక పోవడం వల్ల నిరుద్యోగ యువతలో ఆందోళన పెరుగుతోంది. చంద్రబాబు, జగన్ సిఎంలుగా ఉన్నా సీమకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. అయితే గతంతో పోలిస్తే ఇప్పుడు సీమకోసం కొంత ప్రత్యేక శ్రద్ద కనిపిస్తోంది. సిఎం చంద్రబాబు సీమలో పరిశ్రమల కోసం కృషి చేస్తున్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ హయాంలో కడప ఉక్కు ఫ్యాక్టరీకి దిక్కు లేకుండా పోయింది. ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. నీటి వనరులకు మోక్షం దక్కడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతను తాను దత్తత తీసుకున్నానని ప్రకటించిన సిఎం చంద్రబాబు, విభజన తరవాత కూడా అనంతపై ప్రత్యేక దృష్టి పెట్టానని చెప్పినా పెద్దగా ఫలితం కనిపించ లేదు. ఒకప్పటి రతనాల సీమ ఇప్పుడు నిత్య దుర్భిక్ష సీమగా మారడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్న నిరసనలు వినిపిస్తున్నాయి. ప్రాధాన్యత సంగతి అటు ఉంచి విభజన సమయంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి అంటూ ఇచ్చిన హామీ అమలుకూ దిక్కులేని స్థితి ఏర్పడింది. పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న అనేక అంశాలు ఎప్పుడు కార్యరూపం లోకి వస్తాయో అంతుపట్టకుండా మారింది. ఎన్నికలప్పుడు పాలక వర్గాలు అరచేతిలో చూపించే స్వర్గం సామాన్య ప్రజానీకానికి ఎండమావి గానే మిగిలిపోయింది. ఊరించే నీటి ప్రాజెక్టులు ఏళ్ల తరబడి సాగుతూనే ఉన్నాయి. ప్రత్యేక ప్యాకేజీలు, అభివృద్ధి పథకాలు కాగితాలకే పరిమిత మయ్యాయి. రైతుల కడగండ్లకు అంతులేకుండా పోతోంది. ఉన్న ఊరిలో పనులు లేక, బతకడానికి మరో మార్గం లేక వలసపోతున్న వ్యథా భరిత దృశ్యాలు సీమ జిల్లాల్లో అడుగడుగునా కనిపిస్తున్నాయి. అనంత,కడప తదితర జిల్లాల నుంచి వేలాదిగా కూలీ పనులకు వసలపోతూనే ఉన్నారు.నిర్లక్ష్యంపై అడపాదడపా వామపక్షాలు ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అప్పుడెప్పుడో ప్రారంభమైన హంద్రీ–నీవా, గాలేరు–నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుల ఫలితాలు ప్రజలకు ఎప్పుడందు తాయో తెలియని స్థితి. ఇప్పటికే పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసిన ఈ ప్రాజెక్టులపై మరికొంత శ్రద్ధ చూపిస్తే కొంతమేరకైనా సీమ ప్రజల జలార్తి తీరే అవకాశం ఉంది. తక్షణ ప్రాధాన్యత ఉన్న వీటిని విస్మరించారు. హడావిడిగా నిధులు కేటాయించడం పాలకుల హ్రస్వ దృష్టికి, స్వార్థ ప్రయోజనాలకు నిదర్శనంగా భావించాలి. తుంగభద్ర హెచ్ఎల్‌సి, పెన్నా–అహోబిలం, తెలుగుగంగ ప్రాజెక్టుల పట్ల వీరిది చిన్నచూపే. సీమలో ప్రవహించే చిన్నాచితకా వాగులు, వంకల్లోని నీటిని సద్వినియోగం చేయాలన్న ఆలోచనగానీ, అటువంటి ప్రతిపాదనలు గానీ రాష్ట్ర సర్కారు చేయడం లేదు.

## ఐరాస వేదికగా పాక్ ప్రధానికి గట్టిగా బదులిచ్చిన..

# పేటల్ గహ్లోత్.. ఇంతకీ ఎవరీమె..?

న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రసంగంపై భారత దౌత్యవేత్త పేటల్ గహ్లోత్ గట్టిగా బదులిచ్చిన విషయం తెలిసిందే.పాకిస్థాన్ తన విదేశాంగ విధానంలో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ వేదికలపై అబద్ధాలను చెబుతోందంటూ ధ్వజమెత్తారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం, ఎగుమతి చేయడంలో పాకిస్థాన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని గహ్లోత్ అన్నారు. ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం ఇవ్వడం, ఉగ్రవాద శిబిరాలను నడపడం వంటి పాకిస్థాన్ ద్వంద్వ వైఖరిని ఆమె ఎత్తిచూపారు. ఈ ద్వంద్వ వైఖరి ఇప్పుడు ప్రధాని స్థాయికి చేరిందంటూ కడిగిపారేశారు. అంతర్జాతీయ వేదికపై పాక్ ప్రధానిని కడిగిపారేసిన ఈ యువ దౌత్యవేత్త గురించి ప్రస్తుతం తీవ్రంగా చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఇంతకీ గహ్లోత్ ఎవరో ఇప్పుడు తెలుసుకుందాం..

పేటల్ గహ్లోత్ న్యూఢిల్లీలో జన్మించారు. ముంబైలోని సెయింట్ జేవియర్ కాలేజీ నుంచి పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ పట్టా పొందారు. ఆ తర్వాత ఢిల్లీలోని లేడీ శ్రీరామ్ కాలేజీ ఫర్ విమెన్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. 2015లో ఇండియన్ ఫారిన్ సర్వీసెస్ (%×ఖీూ%)లో చేరి దౌత్యవేత్తగా తన కెరీర్‌ను ప్రారంభించారు. ఈ పదేళ్లలో అనేక విభాగాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. గహ్లోత్ ప్రస్తుతం న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో భారత మిషన్‌లో ఫస్ట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. అక్కడ ఆమె ప్రపంచ శాంతి, భద్రత,




సహకారంపై చర్చల్లో భారత్ తరఫున తన స్వరాన్ని గట్టిగా వినిపిస్తున్నారు. యూఎన్ పోస్టింగ్‌కు ముందు గహ్లోత్ విదేశాంగ మంత్రిత్వ శాఖ యూరోపియన్ వెస్ట్ డివిజన్‌లో అండర్ సెక్రటరీగా సేవలందించారు. అంతేకాదు, పారిస్, శాన్ ఫ్రాన్సిస్కోలోని ఇండియన్ కాన్సులేట్స్‌లో కూడా పనిచేశారు.వృత్తిరీత్యా దౌత్య వేత్త అయినప్పటికీ.. గహ్లోత్‌లో మరో కోణం కూడా ఉంది. ఆమెకు సంగీతమంటే పిచ్చి. సమయం దొరికినప్పుడల్లా గిటార్ వాయిస్తూ పాటలు పాడుతుంటారు. వాటిని సంబంధించిన వీడియోలను సోషల్ మీడియాలో కూడా పోస్టు చేస్తుంటారు. ఆమె 'గిటార్ డిప్లొమాట్' అని కూడా గుర్తింపు పొందారు. ఇటీవలే రోజుల్లో కూడా గహ్లోత్ కొన్ని పాటలు పాడి వాటిని ఎక్స్‌లో పోస్టు చేశారు. అవి ఇప్పుడు విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.

# సూర్యుడి దృష్టితో పవర్‌ఫుల్‌గా శని..!

**ఈ మూడు రాశులవారి జీవితాల్లో ఊహించని మార్పులు..!**



జ్యోతిషశాస్త్రం ప్రకారం శని భగవానుడిని న్యాయానికి అధిపతిగా పేర్కొంటారు. మకర, కుంభరాశుల పాలకగ్రహం. ప్రస్తుతం శనైశ్చరుడు మీనరాశిలో సంచరిస్తున్నాడు. పలు గ్రహాలతో కలిసి పలు యోగాలు ఏర్పరచనున్నాడు. అయితే, కొన్ని గ్రహాల దృష్టి సైతం శనిపై ప్రభావం చూపనున్నాయి.

దాంతో 12రాశుల వారిపై ప్రభావం కనిపిస్తుంది. శనివారం ( న) కర్మఫలదాత అయిన శనిపై గ్రహాలకు అధిపతి అయిన సూర్యుడి దృష్టి పడనున్నది. దాంతో శని బలం రెట్టింపు కానున్నది. దాంతో పలు రాశులవారికి అదృష్టం వరించబోతున్నది. అదృష్ట ద్వారాలు తెరుచుకుంటాయి. అద్భుతమైన పురోగతికి అవకాశం ఉంటుంది. గౌరవ మర్యాదలు పెరుగుతాయి. శ్రమకు తగ్గ ఫలితం, ఆర్థిక లాభం చేకూరే అవకాశం ఉంది.

**వృషభరాశి..:** ఈ సమయంలో వృషభరాశి వారు కొత్త కొత్త మార్పులను చూస్తారు. కుటుంబ సభ్యుల ప్రశంసలు పొందుతారు. వ్యాపారంలో లాభాలుంటాయి. ఈ సమయంలో కుటుంబ సభ్యుల మద్దతు పొందుతారు. విద్యార్థులకు వారి కృషికి తగ్గ ప్రతిఫలం పొందుతారు. దూర ప్రయాణాలు చేస్తారు. ఈ ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి.

**మిథున రాశి:** మిథున రాశి వారికి వ్యాపారంలో మంచి లాభాలుంటాయి. స్వదేశం, విదేశాల్లో ఆశించిన మేర ఫలితాలు పొందుతారు. ఈ సమయంలో పిల్లల నుంచి శుభవార్త అందుకుంటారు. దాంతో ఆనందం మరింత రెట్టింపవుతుంది. పాత పనుల్లో సమస్యలు ఉంటే సన్నిహితుల మద్దతుతో పూర్తి చేస్తారు. కుటుంబీకుల సహకారం, మద్దతు ఉంటుంది. కొత్త దుకాణం, భూమి, వాహనం కొనుగోలు చేసే అవకాశాలు గోచరిస్తున్నాయి. **వృశ్చిక రాశి:** ఈ సమయం మీకు శుభప్రదంగా ఉంటుంది. మీ జీవితంలో చాలా సానుకూల మార్పులు వస్తాయి. కొత్త ఆస్తి, వాహనాలు మొదలైనవి కూడా కొనుగోలు చేసే అవకాశం ఉంది. కుటుంబం మద్దతు, సహకారం మీకు లభిస్తుంది. ధైర్యం, ఓపికతో ఉంటారు. ఈ సమయంలో వ్యాపారంలో కావాల్సిన లాభాలను చూస్తారు. విద్యార్థులకు ఇది మంచి సమయం. కొత్తగా ఏదైనా కాలేజీలో చేరాలనుకునే వారి కోరిక తీరుతుంది.

# సున్నా నుండి స్టార్ వరకు...

సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్న ఎన్నో వీడియోల్లో ముంబయికి చెందిన వర్ష సోలంకి డ్యాన్స్ వీడియోలు కూడా ఉంటాయి. ఆ వీడియోలన్నీ ఔరా అనేలా ఉంటాయి. ఎంతో ప్రతిభ ఉన్న కళాకారిణిలా ఆమె వేసే స్టెప్పులకు తన ఫాలోవర్స్ లైక్‌ల మీద లైక్‌ల కొడుతుంటారు. అయితే వర్ష శిక్షణ పొందిన కళాకారిణి కాదు.. ఒక బిడ్డకి తల్లి. చిన్న వయసులో తను అనుభవించిన పేదరికం ఆమెని ఇంటి పనిమనిషిగా మార్చింది. తాగుడికి అలవాటు పడిన బాధ్యతలేని తండ్రి వల్ల అమ్మకు సాయంగా ఇల్లిళ్లు తిరిగి పనిచేసింది. ఇన్ని కష్టాలు అనుభవిస్తున్న వర్షకి డ్యాన్స్ చేయాలన్న కోరిక బలంగా ఉండేది. అయినా అది తన బాల్యం, యవ్వనంలో తీరే దారి కనిపించలేదు. భవిష్యత్తులో తీరుతుం దన్న ఆశా లేదు. అయితే.. వర్ష మాత్రం తన కోరికని అలా వదల్లేదు. సోషల్‌మీడియాని వేదికగా చేసుకుంది. తనకి వచ్చిన స్టెప్పులతో డ్యాన్స్ చేసి అప్‌లోడ్ చేసింది. మొదట్లో ఎన్నో అవమానాలు వచ్చాయి. భరించింది. ట్రోల్ చేశారు. సహించింది. ఎప్పుడైతే తన స్టోరీని ఇన్‌స్టాలో పోస్టు చేసిందో అప్పుడే ఆమె స్ఫూర్తివంత ప్రయాణం జనాలకి తెలిసింది. పనిమనిషి నుండి ఆమె ఎదిగిన తీరుని వైరల్ చేశారు. ఓ డ్యాన్స్ షోలో ప్రదర్శన ఇచ్చేంతగా ఆ డ్యాన్స్ వీడియోలు





వైరల్ అయ్యాయి. బాలీవుడ్ దిగ్గజ నటుల సమక్షంలో 'డ్యాన్స్ దివానే' డ్యాన్స్ షోలో ఆమె చేసిన ప్రదర్శన చూసి జడ్జిలు అబ్బురపడ్డారు. ఆ తరువాత తన కథ తెలిసి గుండెలకి హత్తుకున్నారు. ఇది ఒక అమ్మ సాధించిన విజయం. పనిమనిషిగా మొదలైన వర్ష ప్రయాణం డ్యాన్సర్‌గా ఆమెని నిలబెట్టింది.

# సోషల్ మీడియాపై ఐశ్వర్య రాయ్ ఆసక్తికర వ్యాఖ్యలు!

ప్రముఖ నటి ఐశ్వర్య రాయ్ సోషల్ మీడియా వినియోగంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత సమాజంలో సామాజిక మాధ్యమాల ప్రభావం మితిమీరిపోతోందని, గుర్తింపు కోసం దానిపై ఆధారపడటం సరైన పద్ధతి కాదని ఆమె హితవు పలికారు. ప్రజలు ఆత్మవిశ్వాసం కోసం సోషల్ మీడియా వైపు చూడటం తనను ఆందోళనకు గురిచేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఐశ్వర్య మాట్లాడుతూ, "సోషల్ మీడియాలో వచ్చే లైకులు, కామెంట్లు, షేర్ల ఆధారంగా మన విలువను అంచనా వేసుకోకూడదు. నిజమైన గుర్తింపు మనలోనే ఉంటుంది తప్ప, ఆన్‌లైన్ వేదికల్లో వెతికితే దొరకదు. సామాజిక మాధ్యమాలు, సమాజం నుంచి వచ్చే ఒత్తిడి రెండూ ఒకటే. ఆత్మగౌరవం కోసం అక్కడ వెతకడం వృథా ప్రయాస" అని స్పష్టం చేశారు. ఒక తల్లిగా ఈ ధోరణి తనను తీవ్రంగా కలవరపెడుతోందని ఐశ్వర్య తన ఆవేదనను పంచుకున్నారు. "ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాకు బానిసలుగా మారుతున్నారు. ఈ వ్యసనం నుంచి బయటపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది" అని ఆమె పేర్కొన్నారు. ఐశ్వర్య చేసిన ఈ వ్యాఖ్యలను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.




# సినిమా..

## వందరోజులు షూటింగ్‌లో పాల్గొననున్న దీపికా పదుకొనే..



అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కాంబోలో వస్తున్న ఈ మూవీ వస్తున్న మూవీలో బాలీవుడ్ నటి దీపికా పదుకొనే హీరోయిన్‌గా నటిస్తున్నది. ఈ మూవీకి వర్కింగ్ టైటిల్ పేరు పెట్టారు. ఈ మూవీ దీపికా పదుకొనే ఈ ప్రాజెక్ట్ షూటింగ్ ఈ ఏడాది నవంబర్ నుంచి మొదలు కానున్నట్లు పింక్‌విల్లా నివేదిక తెలిపింది. విశేషం ఏంటంటే దీపికా వంద రోజుల పాటు రెగ్యులర్ షూటింగ్‌లో పాల్గొననున్నది. ఈ మూవీలో దీపిక ఓ యోధురాలి పాత్రను పోషించనున్నట్లు సమాచారం. లుక్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు నివేదిక తెలిపింది. ఇంతకుముందున్నడూ చూడని సరికొత్త అవతారంలో దీపికను ప్రేక్షకులు తెరపై చూడనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. మూవీలో యాక్షన్, భావోద్వేగ, నాటకీయ సన్నివేశాలు ఉండనున్నట్లు తెలుస్తున్నది. ఈ మూవీలో అల్లు అర్జున్ మూడు పాత్రలు పోషించనున్నాడు. ప్రతిపాత్రకు డిఫరెంట్ లుక్‌లో ఉంటుందని సమాచారం.ఈ మూవీ టైం ట్రావెల్‌లో ఉంటుందని.. హాలీవుడ్ ఇంటర్ స్టెల్లార్ మూవీస్ తరహాలో ఉండనున్నట్లు సమాచారం. ప్రపంచాన్ని కాపాడడం కోసం, శాంతి ని కల్పించే మిషన్‌పై బన్నీ పని చేస్తాడని.. అందుకోసమే కాలంలో ప్రయాణించి విపత్తులను అడ్డుకుంటారని.. డైమెన్షన్ ట్రావెలర్‌గా అభిమానులను అలరించనున్న ట్లుగా ఫిల్మ్ ఇండస్ట్రీలో వార్త చక్కర్లు కొడుతున్నది. సినిమాలో రెడ్ అండ్ బ్లూ పేరుతో అనే రెండు ప్రపంచాలను అట్లీ చూపించబోతున్నట్లుగా సమాచారం. ఈ ప్రాజెక్టు విషయంలో బన్నీ సీరియస్‌గా ఉన్నాడని.. ఇతర కమిట్‌మెంట్స్‌ని పక్కనపెట్టి కేవలం దృష్టిసారించాడు. అల్లు అర్జున్ పుష్ప-2 : ది రూల్ మూవీతో బాక్సాఫీస్ వద్ద బంపర్ హిట్ సాధించిన విషయం తెలిసిందే. ఈ మూవీ ఏకంగా రూ.1800కోట్లకుపైగా వసూళ్లను రాబట్టింది.బాక్స్ ఆఫీస్ వద్ద హైయెస్ట్‌గ్రాస్ వసూలు చేసిన చిత్రాల్లో రెండో భారతీయ సినిమాగా ఘనత సాధించింది. 2021 లో వచ్చిన పుష్ప చిత్రంతో అల్లు అర్జున్ ఏకంగా బెస్ట్ యాక్టర్ కేటగిరిలో జాతీయ ఉత్తమ నటుడు అవార్డును సైతం అందుకున్న విషయం తెలిసిందే. బన్నీ, అట్లీ మూవీ ఈ సినిమా నిర్మాణం సెప్టెంబర్ 2026 వరకు కొనసాగనున్నది. 2027 ద్వితీయార్థంలో పెద్ద ఎత్తున విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. మరోవైపు అవెంజర్స్, ఐరన్ మ్యాన్, స్పైడర్ మ్యాన్, ఆక్వా మెన్ వంటి చిత్రాలకు వీఎఫ్ఎక్స్ అందించిన హాలీవుడ్ టాప్ టెక్నీషియన్లు ఈ చిత్రానికి పని చేయబోతున్నారు. దాదాపు రూ.800కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించనున్నట్లు తెలుస్తున్నది. ఇక ఈ మూవీలో అల్లు అర్జున్, దీపికా పదుకొనేతో పాటు రష్మిక మందన్న, జాన్వీ కపూర్, మృణాల్ ఠాకూర్ తదితర నటీనటులు కీలకపాత్రలో నటించనున్నట్లు సమాచారం. అయితే, దీపికా పదుకొనే ప్రస్తుతం ఇండస్ట్రీలో బిజీగా ఉన్నది. ఈ ఏడాది అక్టోబర్‌లో షారుఖ్ ఖాన్‌తో కలిసి 'కింగ్' మూవీ షూటింగ్‌లో పాల్గొననున్నది...

# ఏ వైపు మంచిది?



చక్కటి ఆరోగ్యానికి చిక్కటి నిద్ర ఎంతో అవసరం. లేకుంటే.. అనారోగ్యాల పాలవ్వడం ఖాయం! ఈ విషయంలో నిద్ర ఒక్కటే కాదు.. నిద్రపోయే భంగిమ కూడా ఎంతో కీలకం. అందులోనూ ఎడమవైపు తిరిగి పడుకుంటే.. ఎంతో ప్రయోజనకరం.

రకరకాల మనుషులు.. రకరకాలుగా నిద్రిస్తుంటారు. కొందరు వెల్లకిలా పడుకుంటే.. మరికొందరు బోర్లా పడుకుంటారు. కొందరు కుడివైపు వాలితే.. ఇంకొందరు ఎడమవైపునకు ఒరుగుతుంటారు. వీటన్నిట్లోకి.. ఎడమవైపు తిరిగి పడుకోవడమే ఆరోగ్యానికి ఎంతో మేలని అంటున్నారు నిపుణులు.

ఇలా పడుకోవడం వల్ల భవిష్యత్తులోనూ ఆరోగ్య సమస్యలు తలెత్త కుండా ఉంటాయని చెబుతున్నారు. ఎడమవైపు తిరిగి పడుకోవడం గుండెకు ఎంతో మేలుచేస్తుంది. గుండె ఎడమ వైపునే ఉంటుంది కాబట్టి, అదే దిశలో పడుకుంటే గురుత్వాకర్షణ వల్ల ఎలాంటి ఇబ్బందుల్లేకుండా గుండెకు రక్త సరఫరా అవుతుంది. ఫలితంగా గుండెపై ఒత్తిడి తగ్గిపోతుంది.


గురక సమస్య తగ్గాలంటే.. ఎడమవైపు తిరిగి పడుకోండి. శ్వాస తీసుకోవడం కూడా సులభం అవుతుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. తిన్న ఆహారం జీర్ణం కాగా, మిగిలిన వ్యర్థాలు, టాక్సిన్లన్నీ పేగుల్లోనే ఉండిపోతాయి. కుడివైపు కన్నా ఎడమవైపు తిరిగి పడుకున్నప్పుడే.. అవన్నీ సులభంగా కిందికి వెళ్లిపోతాయి.

ఇక ఎడమ వైపు తిరిగి పడుకోవడం వల్ల.. వీపు, నడుము, వెన్నెముకపై ఒత్తిడి తగ్గుతుంది. మంచి నిద్ర పడుతుంది. ముఖ్యంగా.. గర్భిణులు ఇలా పడుకోవడం వల్ల పిండానికి రక్త ప్రసరణ మెరుగవుతుంది. ఆరోగ్యానికి ఎంత మంచిదైనా..

ఎప్పుడూ ఒకే వైపు తిరిగి పడుకోలేం. అందుకే కాసేపు కుడివైపు, వెల్లకిలా పడుకున్నా.. వీలైనంత ఎక్కువ సమయం ఎడమ వైపు తిరిగి పడుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# అరిగిన కీళ్లకు కణాలతో వైద్యం





మోకాళ్ల నొప్పులు వృద్ధాప్య సమస్యల్లో ఒకటిగా చెప్పుకొనేవారు. అదంతా ఒకప్పుడు. ఇప్పుడు నలభై ఏళ్లకే మోకాళ్లే కాదు ఇతర కీళ్లలోనూ నొప్పులతో తిప్పలు పడుతున్న వారి సంఖ్య పెరుగుతున్నది. ఈ సమస్యకు సకాలంలో చికిత్స చేయకపోతే శస్త్ర చికిత్స చేయాల్సిందే. ప్రారంభంలోనే పీఆర్‌పీ థెరపీతో కీళ్ల నొప్పులకు చెక్ పెట్టొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ కీళ్ల నొప్పులకు కారణాలు ఏమిటి? నొప్పికి ముందే వాటిని ఎలా గుర్తించాలి? ఆపరేషన్ లేకుండానే పీఆర్‌పీ థెరపీతో ఎలా నివారించవచ్చో నేటి ఊపిరిలో తెలుసుకుందాం. కీళ్ల నొప్పులు వయసుతో సంబంధం ఉన్న వ్యాధుల్లో ఒకటిగా వైద్యులు గుర్తించారు. జీవనశైలిలో, ఆహారపు అలవాట్లలో మార్పులతో కీళ్ల నొప్పులకూ వయోసడలింపు వచ్చేసింది. అరవైకి ఇరవై ఏళ్ల ముందే మోకాళ్ల నొప్పులు బాధిస్తున్న వారు నానాటికీ పెరుగుతున్నారు. మోకీళ్లే కాదు భుజం నొప్పి, వెన్నునొప్పి, తుంటి నొప్పి ఇలా శరీరంలోని కీళ్ల నొప్పులతో బాధపడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. కీళ్ల నొప్పులకు జీవనశైలి, ఆహారమే కాదు నిర్లక్ష్యమూ ఓ కారణమే.

మోకాలి నొప్పులు: కొందరిలో మోకాలి కీలులోని కార్టిలేజ్ అరుగుతుంది. దీని వల్ల కీళ్లలోని ఎముకల మధ్య రాపిడి జరుగుతుంది. అప్పుడు కీలులో నొప్పి కలుగుతుంది. ఇన్‌ఫ్లమేషన్‌కు దారితీస్తుంది. ఈ నొప్పి వల్ల రోగి లేవడం, నడవడం కష్టంగా ఉంటుంది. వయసు రీత్యా వచ్చే ఈ సమస్యను ప్రారంభదశలోనే గుర్తించి, పీఆర్‌పీ థెరపీ చేస్తే.. సర్జరీ అవసరమే ఉండదు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే, రోగం ముదిరిన తర్వాత చికిత్స చేయాలంటే శస్త్ర చికిత్స ద్వారా కీలు మార్పిడి చేయడమే పరిష్కారం.

భుజం నొప్పి: భుజాల్లోని టెండాన్ (ఎముకను అతుక్కుని ఉండే కం డరాల అంచు)కు పగుళ్లు రావడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ ఏర్పడుతుంది. అంటే ఎముకను అతుక్కునే కండ రం చివరి భాగం దెబ్బతిని, ఎర్రగా మారుతుంది. అందువల్ల భుజంలో నొప్పి కలుగుతుంది. చేతిని అటూ, ఇటూ, పైకి, కిందికి కదిలించేటప్పుడు ఇబ్బందిగా ఉంటుంది. సమస్య తీవ్రంగా ఉంటే చేయి కదిలించడం కష్టం. చేతిని కదల్చలేని 'ఫ్రోజన్ షోల్డర్' అంటారు. ఈ సమస్యను సకాలంలో గుర్తిస్తే పీఆర్‌పీ థెరపీతో నివారిం చవచ్చు. నిర్లక్ష్యం చేస్తే సర్జరీ తప్పదు.

ఎవ్యాస్క్యులర్ నెక్రోసిస్ ఆఫ్ హిప్: కరోనా చికిత్సలో స్టెరాయిడ్స్ వినియోగించడం వల్ల ఈ సమస్యతో బాధపడే రోగుల సంఖ్య కోవిడ్ తర్వాత పెరిగింది.

స్టెరాయిడ్స్ వాడితే తుంటిలోని కీళ్లలో రక్త ప్రసరణ తగ్గుతుంది. తుంటిలోని ఎముక కుళ్లుతుంది. నొప్పి తీవ్రంగా బాధిస్తుంది. తుంటిని కదిలించలేరు. ఈ సమస్య చిన్న వయసులో వస్తే వారికి పీఆర్‌పీ చికిత్స ఉత్తమమైన పద్ధతి.

టెన్నిస్ ఎల్బో సమస్య: మోచేతిలోని ఒక చిన్న ఎముకతో ఐదు కండరాలు అనుసంధానమవుతాయి. ఈ కండరా లను 'కామన్ ఎక్స్‌టెన్షన్ టెండాన్'అంటారు. ఆట లు ఆడినప్పుడు, ఏదైనా దెబ్బ తగిలినప్పుడు ఆ కండరాలు ఎముకతో అనుసంధానమైన చోట పగుళ్లు ఏర్పడతాయి. అందువల్ల తీవ్రమైన నొప్పి కలుగుతుంది. ఆటలు ఆడలేరు. అలాంటి వారికి శస్త్ర చికిత్స అందుబాటులో లేదు. వారికి పీఆర్‌పీ థెరపీతో ఉపశమనం ఉంటుంది.


అరికాళ్లలో నొప్పి:అరికాళ్లలో నొప్పి (మడమ నొప్పి)ని 'ప్లాంటార్‌ఫేషి ఐటీస్' అంటారు. ఎక్కువగా నడవడం వల్ల, చెప్పులు లేకుండా పనిచేయడం వల్ల, గరుకు ప్రదేశాల్లో చెప్పులు లేకుండా నడవడ టం వల్ల మడమలో ప్లాంటర్ పొర తెగుతుంది. అప్పుడు మడమ (అరికా ళ్ల)లో తీవ్రమైన నొప్పి కలుగుతుంది. నడవడం కష్టమవుతుంది. ఈ సమస్యకు కూడా సర్జరీ లేదు. పీఆర్‌పీ థెరపీ చక్కటి పరిష్కారం.

ప్రారంభ దశలో..: కొంతమంది 30 నుంచి 40 ఏళ్ళ మధ్య వయసులో జాయింట్ పెయిన్స్ వస్తే.. అవగాహన లేక పట్టించుకోరు. ఉపశమనం కోసం ఆయింట్‌మెంట్లు రాసుకుంటారు. నూనెలతో మర్దనా చేసుకుంటారు.

కొంతమంది నొప్పుల మాత్రలు వాడతారు. ఇవి వాడటం వల్ల తాత్కాలిక ఉపశమనం కలుగుతు ంది. కొన్నిరోజుల తర్వాత సమస్య మళ్లీ మొదటికి వస్తుంది. ఇంకొందరు కొన్ని ప్రత్యేక వ్యాయామాల ద్వారా తగ్గించుకోవచ్చని ప్రయత్నాలు చేస్తుంటారు. వ్యాయామాలతో కీళ్ల నొప్పులు తగ్గకపోవడమే కాకుండా తీవ్రమవుతాయి.

అందుకని తరచూ నొప్పులు వచ్చినా లేక దీర్ఘకాలంగా నొప్పులు బాధిస్తున్నా వైద్యులను సంప్రదించాలి. ఎక్స్‌రే లేదా స్కానింగ్ తీయించుకోవాలి. ఇబ్బందిని ప్రారంభ దశలోనే గుర్తిస్తే పీఆర్‌పీ థెరపీతో ఆదిలోనే సమస్యకు అడ్డుకట్ట వేయవచ్చు. కీళ్ల సమస్యల లక్షణాలు: కీళ్లలో తీవ్రమైన నొప్పి రావడం, 15 రోజుల పాటులేదా తరచూ నొప్పి ఉంటే కీళ్లలో డ్యామేజ్ ఉందేమోనని అనుమానించాలి. కీళ్లను కదిలించలేకపోవడం, కీళ్లలో వాపు.

మణికట్టు, భుజం, చీలమండ, భుజంలో తీవ్రమైన నొప్పి పీఆర్‌పీ థెరపీ ఎలా చేస్తారు?: 'ప్లేట్‌లెట్స్ రిచ్ ప్లాస్మా' థెరపీని 'పీఆర్‌పీ థెరపీ' అంటారు. ఇది పాత చికిత్సా పద్ధతే! కొన్ని కారణాల వల్ల ఈ పద్ధతి ప్రాచుర్యంలో లేదు. ఐదారేళ్ల నుంచి ఈ చికిత్సా విధానానికి ఆదరణ పెరుగుతున్నది. ఈ థెరపీ గురించి అనేక పరిశోధనలు జరిగాయి. మెరుగైన ఫలితాలు గుర్తించడంతో దీనికి మళ్లీ డిమాండ్ పెరిగింది. ఈ పీఆర్‌పీ చికిత్సా పద్ధతిలో రోగి నుంచి 20 మిల్లీ లీటర్ల రక్తాన్ని సేకరిస్తారు. ఆ రక్తాన్ని ఒక టెస్ట్ ట్యూబ్‌లో నింపిన తర్వాత పీఆర్‌పీ సెంట్రిఫ్యూజ్ మెషిన్‌లో తిప్పుతారు. రక్తం నుంచి 'గ్రోత్ ఫ్యాక్టర్ సెల్స్' వేరవుతాయి. ఈ సెల్స్‌ను దెబ్బతిన్న కీలు



భాగంలోకి ఇంజెక్షన్ ద్వారా ఇస్తారు. కార్టిలేజ్ దెబ్బతిన్న భాగంలోకి 'గ్రోత్ ఫ్యాక్టర్ సెల్స్'ని పంపడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది. కార్టిలేజ్ రీ మోడలింగ్ (పునరుత్పత్తి) జరుగుతుంది. ఈ విధంగా సమస్య తీవ్రతను బట్టి రెండు లేదా మూడు సార్లు పీఆర్‌పీ థెరపీ చేయాల్సిన అవసరం ఉంటుంది. థెరపీ అనంతరం మూడు నుంచి నాలుగు నెలలపాటు వైద్యుల పరిశీలన (ఫాలో అప్) అవసరం. థెరపీ అనంతరం కొన్ని జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటించాలి. వైద్యులు సూచించిన వ్యాయామాలు చేయాలి. క్రీడల్లో గాయపడ్డ వారికి కూడా పీఆర్‌పీ థెరపీ మంచి ఫలితాలు ఇస్తుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215